


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 362 పేజీలు : 8+8 ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి శనివారం 16 ఆగస్టు 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## దేశవ్యాప్తంగా ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని మోదీ



- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రధాని నరేంద్ర మోదీ
- 'ఆపరేషన్ సిందూర్' పేరుతో వాయుసేన హెలికాప్టర్ల ప్రత్యేక ప్రదర్శన
- వేదికపై పూల వర్షం కురిపించిన ఎంఐ-17 హెలికాప్టర్లు
- వేడుకల్లో పాల్గొన్న 2,500 మంది ఎన్‌సీసీ, 'మై భారత్' వాలంటీర్లు
- ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రధాని

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా జరుపుకుంటోంది. ఈ చారిత్రక వేడుకల సందర్భంగా ఢిల్లీలోని ఎర్రకోటపై ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాయుసేన హెలికాప్టర్లు 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ప్రత్యేక ప్రదర్శన ఇవ్వడం, వేదికపై పూల వర్షం కురిపించడం ఈ ఏడాది వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.శుక్రవారం ఉదయం సుమారు 7:30 గంటలకు ప్రధాని మోదీ ఎర్రకోటకు చేరుకున్నారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఇతర ఉన్నతాధికారులు ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం త్రివిధ దళాలు, ఢిల్లీ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత, వాయుసేనకు చెందిన ఫ్లయింగ్ ఆఫీసర్ రషికా శర్మ సహాయంతో ప్రధాని త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ గీతాలాపనతో ఆ ప్రాంతం మార్మోగగా, 21 తుపాకులతో గౌరవ వందనం సమర్పించారు.

హైదరాబాద్ పెన్ పవర్:

- ఎర్రకోట నుంచి పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్..!
- పాకిస్థాన్ అణు బెదిరింపులను సహించబోమంటూ తీవ్ర హెచ్చరిక
- సింధు జలాల ఒప్పందాన్ని భారత్ అంగీకరించబోదని స్పష్టీకరణ
- పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలోనే ఈ నిర్ణయమని వెల్లడి
- భారత రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్న ప్రధాని

వివరాలు 2లో..





## ప్రపంచ నగరాలతో పోటీ పడుతున్నాం

### గోల్కొండ కోటలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- భారత్ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్
- కృష్ణా, గోదావరి జలాలపై తగ్గేదే లేదు
- త్వరలో తెలంగాణకు మరో రెండు ఎయిర్‌పోర్టులు

హైదరాబాద్ పెన్ పవర్:అహింసా పద్ధతిలో మహా సంగ్రామాన్ని గెలిచామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో ప్రపంచానికి సరికొత్త మార్గం చూపించామని చెప్పారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గోల్కొండ కోటలో జాతీయపతాకాన్ని ఆయన ఆవిష్కరించారు.

వివరాలు 2లో..






## నాది మధ్య తరగతి మనస్తత్వం.. ప్రజల సంపద కొల్లగొట్టే వ్యక్తిని కాదు

### నాకు ఇంగ్లీష్ రాకపోవచ్చు.. కానీ తెలివి తేటలున్నాయి

### ప్రజోపయోగ పాలసీ తేవడానికి నేను సిద్ధంగానే ఉన్నా

- అపోహలకు లొంగొద్దు..
- పార్టీల మధ్య విమర్శలు సహజం
- కాలుష్య రహిత నగరంగా ఫ్యూచర్ సిటీ
- నేనూ రియల్టర్నే.. కోకాపేటలో
- ఒకప్పుడు 8 లక్షలు ఎకరం కొన్నా
- ఇప్పుడు అక్కడ ఎకరం వంద కోట్ల రూపాయలు
- క్రెడాయ్ ప్రాపర్టీ షోలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..



## తవాంగ్‌లో అపూర్వ దృశ్యం.. 14,000 అడుగుల ఎత్తున దేశభక్తి వెల్లువ

- 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తవాంగ్‌లో భారీ తిరంగా యాత్ర
- 14,000 అడుగుల ఎత్తులో సైనికులు, స్థానికులతో 100 మీటర్ల జెండా ప్రదర్శన
- భారత సైన్యంలోని గజరాజ్ కార్ప్స్ ఆధ్వర్యంలో ఈ అపూర్వ ఘట్టం
- యాత్రలో పాల్గొన్న గోరా? సైనికులు, ఐటీబీపీ సిబ్బంది, మారుమూల గ్రామాల ప్రజలు
- దేశభక్తి ప్రదర్శన తర్వాత ప్లాస్టిక్ నిర్మూలనపై క్లీన్‌నెస్ డ్రైవ్



హైదరాబాద్ పెన్ పవర్:హిమాలయ పర్వత శిఖరాలు జాతీయ జెండాలోని మూడు రంగులతో నిండిపో యాయి. 14,000 అడుగుల ఎత్తులో సైనికులు, స్థానిక గిరిజనులు కలిసి 100 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని చేతబూని

వివరాలు 2లో..

## సీటింగ్ అవమానం.. స్వాతంత్ర్య వేడుకలను బహిష్కరించిన కాంగ్రెస్ అగ్రనేతలు?



- ఎర్రకోటలో స్వాతంత్ర్య వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే
- గతేడాది సీటింగ్ వివాదంతోనే గైర్హాజరైనట్లు ఊహాగానాలు
- రాహుల్ గైర్హాజరుపై బీజేపీ తీవ్ర విమర్శలు
- పార్టీ కార్యాలయాల్లో వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు

హైదరాబాద్ పెన్ పవర్:ఢిల్లీలోని ఎర్రకోటలో నేడు జరిగిన 79వ స్వాతంత్ర్య వేడుకలకు కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ హాజరుకాకపోవడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. గతేడాది జరిగిన కార్యక్రమంలో రాహుల్ గాంధీకి కేటాయించిన సీటుపై నెలకొన్న

వివరాలు 2లో..

## ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా?

హైదరాబాద్ పెన్ పవర్:ఓట్ల చోరీకి, భాజపాకు ఏం సంబంధమని కేంద్రమంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. తాము ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిచేదా? అని నిలదీశారు. హైదరాబాద్ యూసుఫ్‌గూడలో భాజపా సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు లంకల దీపక్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' ర్యాలీలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావుతో కలిసి బండి సంజయ్ పాల్గొన్నారు. "ఓట్ల చోరీ జరిగితే.. ఇండి కూటమికి 230 ఎంపీ సీట్లు వచ్చేవా? భాజపాకు 240 ఎంపీ సీట్లు మాత్రమే ఎందుకు వస్తాయి? ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు. అందుకే కాంగ్రెస్ పరిస్థితి కుక్కలు చింపిన విస్తరిలా మారింది" అని బండి సంజయ్ ఎద్దేవా చేశారు.



## తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ వ్యాప్తంగా 79వ స్వాతం త్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిలో ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేశారు. కాంగ్రెస్

వివరాలు 2లో..

## గొడుగులు లేకుండా.. కుండపోత వర్షంలో తడుస్తూనే రాష్ట్రపతి నివాళులు



హైదరాబాద్ పెన్ పవర్: భారతదేశ 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఢిల్లీలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ, రాజకీయ నాయకులు వివిధ ప్రదేశాలలో జాతీయ జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా దేశం కోసం ప్రాణాలను అర్పించిన సైనికులకు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### జగన్ మైండ్ గేమ్ మొదలుపెట్టారా? ఇద్దరినీ వేరు చేయడానికేనా?

వైసీపీ అధినేత జగన్ మైండ్ గేమ్ మొదలుపెట్టినట్లే కనపడుతుంది. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నుంచి బీజేపీని దూరం చేయడానికి అవసరమైన విధంగా ఆయన అడుగులు పడుతున్నట్లే ఉంది. సాధారణంగా పోలింగ్ లో తేడాలుంటే ఎన్నికల కమిషన్, బీజేపీపై జగన్ విమర్శలు చేయాల్సి ఉంది. అయితేవాటిని పక్కనపెడుతూ ఓటు చోరీ పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీపై ఆయన మండిపడుతుండటం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. ఎందుకంటేరాహుల్ గాంధీ బీహార్, మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో జరిగిన అవకతవకలను ప్రస్తావించారు కానీ, ఆంధ్రప్రదేశ్ లో 12.5 శాతం పోలింగ్ ఓట్లతో తేడా వచ్చినప్పటికీ దాని ప్రస్తావన లేకపోవడాన్ని జగన్ ప్రశ్నించారు.

**జగన్ ఆరోపణలతో...**

చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో హాట్ లైన్ లో టచ్ లో ఉన్నారని వైఎస్ జగన్ ఆరోపించారు. ఇందుకు పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాని కూడా అన్నారు. దీన్ని బట్టి చూస్తే చంద్రబాబు రాహుల్ తో టచ్ లో ఉన్నారంటూ జగన్ చేసిన ప్రయత్నం రాజకీయంగా మైండ్ గేమ్ అని చెప్పాల్సి ఉంటుంది. ఎందుకంటే బీజేపీ, కాంగ్రెస్ లు రానున్న ఎన్నికల్లో తలపడుతున్న సందర్భంలో మరొకసారి చంద్రబాబుతో బీజేపీ చేతులు కలపకుండా చేయకుండా ఉండేదుకు ఈ రకమైన ఆరోపణలు చేస్తున్నట్లు టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అలాగే పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జి మాణికం ఠాగూర్ పై కడా జగన్ విమర్శలు చేశారు.

**గతంలో తెలంగాణలో...**

మాణికం ఠాకూర్ చంద్రబాబు నాయుడును విమర్శించడం లేదని, ఆయన ప్రభుత్వంలో జరిగే అవినీతిని ఎత్తి చూపడం లేదని, ఏపీలో అధికారంలో ఉన్న పార్టీని వదిలేసి ప్రతిపక్షంలో ఉన్న తమపై విమర్శలు చేయడమంటే లోపాయి కారీ ఒప్పందం ఏమిటో అర్థమవుతుందని వైఎస్ జగన్ వ్యాఖ్యానించడం రాజకీయ ఎత్తుగడల్లో ఒక భాగమేనంటున్నారు. బీజేపీతో చంద్రబాబును దూరం చేస్తే తప్ప తనకు తిరిగి అధికారం దక్కదని భావించిన జగన్ ఇక ఇటీవల ఈ తరహా రాజకీయం మొదలుపెట్టారని టీడీపీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి. గతంలో తెలంగాణలో కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని రాహుల్ గాంధీతో ప్రచారంలో పాల్గొన్న ఫొటోలను కూడా వైసీపీ సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారంటే ఆ దిశగా ప్రయత్నాలు జగన్ పార్టీ మొదలు పెట్టినట్లే అనుకోవాల్సి ఉంటుంది.

# దేశవ్యాప్తంగా ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- మొదటి పేజీ తరువాయి

పతాకావిష్కరణ జరిగిన వెంటనే, భారత వాయుసేనకు చెందిన రెండు ఎంఐ-17 హెలికాప్టర్లు ఆకాశంలో కనువిందు చేశాయి. ఒక హెలికాప్టర్ జాతీయ పతాకాన్ని ప్రదర్శించగా, మరొకటి 'ఆపరేషన్ సిందూర్' బ్యానర్‌ను ప్రదర్శిస్తూ వేదికపై పూల వర్షం కురిపించింది. సాయుధ దళాల త్యాగనిరతికి గుర్తుగా ఈ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ప్రధాని మోదీ ఎర్రకోట బురుజుల నుంచి దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. ఇది ఆయనకు వరుసగా 12వ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం కావడం విశేషం. ఈ వేడుకల్లో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన 2,500 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు, 'మై భారత్' వాలంటీర్లు కూడా పాల్గొన్నారు. వీరంతా జ్ఞానపథ్ వద్ద 'నయా భారత్' లోగో ఆకారంలో కూర్చుని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

**ఎర్రకోట నుంచి పాకిస్థాన్‌కు ప్రధాని మోదీ స్ట్రాంగ్ వార్నింగ్..!**

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోదీ, పొరుగుదేశం పాకిస్థాన్‌కు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. పాకిస్థాన్ నుంచి వస్తున్న అణు బెదిరింపులను భారత్ ఎంతమాత్రం సహించబోదని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, దశాబ్దాలుగా అమల్లో ఉన్న సింధు జలాల ఒప్పందాన్ని ఇకపై భారత్ అంగీకరించబోదని సంచలన ప్రకటన చేశారు.
దేశ రాజధాని ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోటపై వరుసగా 12వ సారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రధాని మాట్లాడారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని నిలిపివేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. "నీళ్లు, రక్తం ఎప్పటికీ కలిసి ప్రవహించవు" అని పునరుద్ఘాటించారు. మన దేశానికి చెందిన నీటిని పాకిస్థాన్‌తో పంచుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.
"మన భూములు దాహంతో అల్లాడుతుంటే, శత్రువుల నేలలను తడపడానికి మన నీటిని వాడుకున్నారు. ఇకపై ఆ పరిస్థితి ఉండదు. భారతదేశానికి చెందిన నీటిపై మనకు, మన రైతులకు పూర్తి హక్కు ఉంటుంది. దేశ, రైతుల సంక్షేమం కోసం సింధు జలాల ఒప్పందాన్ని మేం అంగీకరించడం లేదు" అని ప్రధాని మోదీ ఎర్రకోట వేదికగా తేల్చిచెప్పారు. ఈ స్వాతంత్ర్య దినోత్సవం 140 కోట్ల మంది భారతీయుల సంకల్పాలకు ప్రతీక అని మోదీ అభివర్ణించారు. దేశం సాధించిన సమిష్టి విజయాలను చూసి గర్వపడాల్సిన తరుణమిదని అన్నారు. ఎడారులు, హిమాలయ శిఖరాలు, సముద్ర తీరాలు అనే తేడా లేకుండా దేశంలోని ప్రతి మూల నుంచి ఒకే నినాదం వినిపిస్తోందని, అదే ప్రాణం కంటే ప్రియమైన మాతృభూమి గీతమని పేర్కొన్నారు. గత 75 ఏళ్లుగా భారత రాజ్యాంగం మనకు మార్గనిర్దేశం చేస్తోందని గుర్తుచేశారు. "వికసిత భారత్" నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ మరింత కష్టపడి పనిచేయాలని ఈ సందర్భంగా ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

# ప్రపంచ నగరాలతో పోటీ పడుతున్నాం

- మొదటి పేజీ తరువాయి

అనంతరం ఆయన ప్రసంగిస్తూ.. 1947 ఆగస్టు 15న నెహ్రూ చేసిన ప్రసంగం దేశం మొత్తాన్ని ఏకం చేసిందన్నారు.
" దేశ భవిష్యత్ మనల్ని పిలుస్తోందని నెహ్రూ చేసిన ప్రసంగం చిరస్మరణీయం. నెహ్రూ స్ఫూర్తిదాయక మాటలతో దేశానికి దిశానిర్దేశం చేశారు. నాటి ప్రధాని నెహ్రూ కేవలం ప్రసంగాలతో సరిపెట్టలేదు. పటిష్ఠ భారత్ కోసం ఎన్నో చర్యలను చేపట్టారు. మహనీయుల స్ఫూర్తితో తెలంగాణను అగ్రపథంలో నిలిపేందుకు కృషి చేస్తున్నాం. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభు త్వం కూడా సాహసోపేత నిర్ణయాలతో సాగుతోంది. ప్రపంచ నగరాలతో పోటీపడే నిర్ణయాలతో ముందడుగు వేస్తున్నాం. మరోవైపు పేదల సంక్షేమంలో సరికొత్త చరిత్ర రాస్తున్నాం. సంక్షేమానికి కేరాఫ్ అంటే కాంగ్రెస్ పాలన. దేశంలో ఎక్కడా లేనివిధంగా 3.10 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. సన్న బియ్యం పథకం కేవలం ఆకలితీర్చే పథకం కాదు. పేదల ఆత్మగౌరవానికి ప్రతీక. ప్రజాప్రభుత్వం వచ్చాకే పేదల సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. రేషన్‌షాపులు పేదవాడి ఆకలితీర్చే భరోసా కేంద్రాలుగా మారాయి.

**రైతుకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**

గతేడాది ఆగస్టు 15న రూ.2 లక్షల రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం. విత్తనాలు వేసే నాటికి రైతుల ఖాతాల్లో రైతు భరోసా వేశాం. పరిమితులు లేకుండా 9 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో రూ.9 వేల కోట్లు వేశాం. రైతు పండించిన చివరి గింజ వరకు ధాన్యం సేకరిస్తున్నాం. ధాన్యం విక్రయించిన 48 మంది రైతుల ఖాతాల్లో డబ్బులు వేశాం. రాష్ట్రంలో 78 లక్షల వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ప్రభుత్వం అండగా నిలవడంతో రైతులు రాష్ట్రాన్ని అన్నపూర్ణగా నిలిపారు. కాళేశ్వరం నుంచి చుక్కనీరు రాకపోయినా ధాన్యం దిగుబడిలో రికార్డు సాధించాం.

**గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు**

గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. మన వాటా సాధించేవరకు ఎవరి బెదిరింపులకు లొంగేది లేదు. మన భూములు సస్యశ్యామలం అయ్యాకే మరొకరికి నీళ్లు ఇవ్వడం గురించి ఆలోచిస్తాం. నెహ్రూ నిర్మించిన సాగర్, శ్రీశైలం, శ్రీరామ్‌సాగర్‌తోనే మనకు నీళ్లు అందుతున్నాయి. గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లను గోదావరిలో పోసింది. అంత డబ్బును వృథా చేసి ఇప్పుడు మళ్లీ సెంటిమెంట్ రాజకీయాలు చేస్తున్నారు. గోదావరి, కృష్ణా జలాల్లో మన వాటాను వదులుకోవడం జరగదు. ఎన్నో శతాబ్దాలుగా హైదరాబాద్ అంటే ఒక బ్రాండ్ ఉంది. హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్‌ను మరింత ముందుకుతీసుకెళ్తాం. ఇటీవల ప్రపంచ సుందరీమణుల పోటీలకు హైదరాబాద్ వేదికైంది. పోటీలకు వచ్చిన వారికి తెలంగాణ ప్రత్యేకతలు చూపించాం. ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీ నిర్మాణానికి 200 ఎకరాలు కేటాయించాం. హైదరాబాద్‌లో జరిగిన బయో ఏసియా సదస్సు ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇక్కడి ఫార్మా కంపెనీలు ప్రపంచానికే ఆదర్శంగా నిలిచాయి.

**మూసీ పునరుజ్జీవంతో హైదరాబాద్ వరదకు పరిష్కారం**

మూసీ పునరుజ్జీవనంతో హైదరాబాద్ వరదకు పరిష్కారం చూపుతాం. హైదరాబాద్ గేట్ వేతో తెలంగాణ ముఖచిత్రాన్ని చాటిచెప్తాం. బాపూఘాట్‌ను గాంధీ సరోవర్ పేరుతో అభివృద్ధి చేస్తాం. మనకు శంషాబాద్ విమానాశ్రయం ఒక్కటే ఉంది. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్‌కు కొత్త ఎయిర్‌పోర్టులు రానున్నాయి. హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లో కీలక ప్రాజెక్టులు నిర్మిస్తాం. హైదరాబాద్‌ను శుభ్రమైన, సౌకర్యవంతమైన నగరంగా మారుస్తాం. శుభ్రమైన నగరమే లక్ష్యంగా ఏర్పాటు చేసిందే హైడ్రా వ్యవస్థ. ఆనాటి పాలకులు హిమాయత్‌సాగర్, హుస్సేన్ సాగర్‌తో వరదకు పరిష్కారం చూపారు. చెరువుల్లోకి వెళ్లాల్సిన నీరు రోడ్లపై నిలవడంతో ఇబ్బంది పడుతున్నాం. దిల్లీ , బెంగళూరు పరిస్థితి రావొద్దంటే కబ్జాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. అందుకు హైడ్రాకు అందరం సహకరించాల్సి ఉంది. రూ.30 వేల కోట్ల విలువైన భూములను హైడ్రా కాపాడింది. కబ్జాలతో కనుమరుగైన బతుకమ్మ కుంటలను హైడ్రా పునరుద్ధరించింది.

**ప్రపంచానికే ఆదర్శంగా నిలుపుతాం**

ప్రపంచానికే ఆదర్శంగానిలిచేలా, తెలంగాణ, హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ రైజింగ్-2047 పేరుతో విజినరీ డాక్యుమెంట్ ఏర్పాటు చేశాం. విజనరీ డాక్యుమెంట్ డిసెంబర్ 9న ప్రజల ముందు ఉంచుతాం. భారత్ గేమ్ ఛేంజర్‌గా హైదరాబాద్ నగరం నిలుస్తుంది. 30 ట్రిలియన్ డాలర్ ఎకానమీలో తెలంగాణ అగ్ర భాగస్వామిగా నిలుస్తుంది. జీడీపీలో ప్రస్తుతం 5 శాతం ఉన్న వాటాను 10శాతానికి పెంచుతాం. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. విశ్వ క్రీడల్లో మన ఖ్యాతి మరింత పెరగాల్సిన అవసరం ఉంది. మన యువతకు క్రీడా సదుపాయాల కోసం క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం. పోలీసింగ్ వ్యవస్థలో రాష్ట్ర పోలీసులు ముందు వరుసలో నిలవడం గర్వకారణం. డ్రగ్ నియంత్రణలో తెలంగాణ పోలీసులు ప్రపంచంలోనే నెంబర్‌వన్‌గా నిలిచారు. గత ప్రభుత్వం మాకు వారసత్వంగా రూ.8.21 లక్షల కోట్లు అప్పులు ఇచ్చిపోయింది. ఓ వైపు దానికి వడ్డీలు కడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథాన నడిపిస్తున్నాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# గొడుగులు లేకుండా.. కుండపోత వర్షంలో తడుస్తూనే రాష్ట్రపతి నివాళులు

- మొదటి పేజీ తరువాయి

జాతీయ యుద్ధ స్మారక చిహ్నం వద్ద పుష్పగుచ్ఛంతో నివాళు లర్పించారు. ఆమెతో పాటు సైనిక నాయకులు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా ఉన్నారు. అయితే ప్రస్తుతం దీనికి సంబంధించి దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దేశ రాజధానిలో స్వాతంత్ర వేడుకల సమయంలో భారీ వర్షంలో గొడుగు కూడా లేకుండా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నిలబడి అమరవీరులకు సెల్యూట్ చేస్తు నివాళు లర్పించారు. తరువాత ఆపరేషన్ సిందూర్ సమయంలో దేశ సేవలో ధైర్యసాహసాలు ప్రదర్శించిన తొమ్మిది మంది భారత వైమానిక దళ అధికారులకు వీర్ చక్ర అవార్డులు లభించాయి.

# తెలంగాణ వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

- మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, పథకాలను గురించి వివరించారు. హైదరాబాద్‌లో జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి జాతీయ జెండా ఎగురవేశారు. వివిధ నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, ఎంపీలు జెండా ఎగురవేశారు. వివిధ జిల్లా కార్యాలయాల ఎదుట ఆయా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలు, కళాశాల ప్రాంగణాలు మువ్వన్నెల జెండాలతో మెరిసిపోయాయి.

# తవాంగ్‌లో అపూర్వ దృశ్యం.. 14,000 అడుగుల ఎత్తున దేశభక్తి వెల్లువ

- మొదటి పేజీ తరువాయి

కదం తొక్కారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ జిల్లా చునా సరిహద్దు ప్రాంతంలో ఈ అద్భుతమైన, అపూర్వమైన దృశ్యం ఆవిష్కృతమైంది. భారత సైన్యానికి చెందిన గజరాజ్ కార్ప్స్ ఈ తిరంగా యాత్రకు నేతృత్వం వహించింది. ఈ యాత్రలో 160 మంది గోరా? సైనికులు, 25 మంది ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ (ఐటీబీపీ) సిబ్బందితో పాటు మాగో, చునా వంటి మారుమూల పల్లెల నుంచి సుమారు 150 మంది గ్రామస్థులు పాల్గొన్నారు. పసిపిల్లల నుంచి పెద్దల వరకు అందరూ భుజం భుజం కలిపి నడవడంతో ఆ ప్రాంతమంతా కాషాయం, తెలుపు, ఆకుపచ్చ వర్ణాలతో నిండిపోయింది. అసిస్టెంట్ కమిషనర్ ఛుటన్ వాంగ్చు నేతృత్వంలోని సివిల్ అడ్మినిస్ట్రేషన్ ఈ కార్యక్రమంలో గ్రామస్థులను భాగస్వాములను చేసింది. ఈ యాత్రలో వారణాసిలోని సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ టిబెటన్ స్టడీస్‌కు చెందిన 23 మంది విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు కూడా పాల్గొనడం విశేషం.
ఈ భారీ ప్రదర్శన అనంతరం దేశభక్తితో పాటు పర్యావరణ పరిరక్షణ బాధ్యతను కూడా ప్రదర్శించారు. యాత్రలో పాల్గొన్న సైనిక, పౌర విభాగాలు, గ్రామస్థులు కలిసి 'ప్లాస్టిక్ రహిత జోన్' పేరుతో పరిశుభ్రతా కార్యక్రమం చేపట్టారు. ఆ ప్రాంతంలోని వ్యర్థాలను తొలగించి, సున్నితమైన హిమాలయ పర్యావరణ వ్యవస్థను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంపై అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ హర్షం వ్యక్తం చేశారు. "శిఖరాగ్ర ప్రాంతాల్లో ఇదే నిజమైన భారత స్ఫూర్తి" అని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా మాగో, చునా గ్రామాల్లోని ప్రతి ఇంటిపైనా జాతీయ జెండాను ఎగురవేసి స్థానికులు తమ దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్యం అనేది అందరి సమష్టి బాధ్యత అని ఈ కార్యక్రమం మరోసారి గుర్తు చేసింది.

# ప్రపంచ వేదికపై భారత్‌కు సముచిత గౌరవం లభిస్తోంది: పుతిన్ ప్రశంస

భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత్ సాధించిన విజయాలను కొనియాడుతూ, ప్రపంచ వేదికపై దేశానికి 'సముచిత గౌరవం' లభిస్తోందని ప్రశంసించారు. ఫ్రాన్స్, అమెరికాతో దేశాల అధినేతలు కూడా భారత్‌కు అభినందనలు తెలియజేశారు."ఆర్థిక, సామాజిక, శాస్త్రీయ, సాంకేతిక రంగాలతో పాటు ఇతర అనేక రంగాల్లో భారతదేశం సాధించిన విజయాలు అందరికీ తెలిసినవే. అంతర్జాతీయ వేదికపై మీ దేశానికి గొప్ప గౌరవం లభిస్తోంది. ప్రాంతీయ, ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ నిర్మాణాత్మక పాత్ర పోషిస్తోంది" అని ఆయన పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని గుర్తుచేసుకుంటూ, ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కలిసి పనిచేస్తామని పుతిన్ విశ్వాసం వ్యక్తం చేశారు.మరోవైపు, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ కూడా భారత ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. భారత్‌తో తమ దేశానికి ఉన్న బలమైన బంధాన్ని గుర్తుచేసుకున్నారు.

# నాది మధ్య తరగతి మనస్తత్వం.. ప్రజల సంపద కొల్లగొట్టే వ్యక్తిని కాదు

హైదరాబాద్: పెట్టుబడిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇన్వెస్టర్ల పెట్టుబడులకు కూడా భద్రత కల్పిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులు లాభాలు పొందేలా కూడా మా ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. ఇన్వెస్టర్లు ప్రభుత్వంతో తమ అనుభవాలను పంచుకోవాలని కోరారు. శుక్రవారం (ఆగస్ట్ 15) హైదరాబాద్?లోని హైటెక్స్?లో క్రెడాయ్ ప్రాపర్టీ షోను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యూయార్క్, టోక్యో వంటి ప్రపంచ దిగ్గజ నగరాలతో హైదరాబాద్ పోటీ పడుతోందన్నారు. ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలలో పారదర్శకత ఉండాలన్నారు. రాజీవ్ గాంధీ హయాంలోనే దేశంలో ఐటీ అభివృద్ధి జరిగిందని అన్నారు. హైదరాబాద్?లో ఐటీ అభివృద్ధి కొనసాగుతోందని.. ఐటీ డెవలప్మెంట్?పై కొందరు అపోహలు సృష్టించే అవకాశం ఉందని.. ఆ అపోహలను మీరు నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ వచ్చేందుకు పలు విదేశీ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. మా పాలసీలు అందరినీ సంతృప్తి పరచకపోవచ్చన్నారు. నాది మధ్య తరగతి మనస్తత్వమని.. పెట్టుబడిదారుడిని కాదని అన్నారు. ప్రజల సంపద కొల్లగొట్టే వ్యక్తిని కాదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్లలో హైదరాబాద్ లో మెట్రో విస్తరించి ఉంటే.. ఇవాళ ట్రాఫిక్ సమస్య కొంతైనా తీరేదని అన్నారు.

# సీటింగ్ అవమానం.. స్వాతంత్ర్య వేడుకలను బహిష్కరించిన కాంగ్రెస్ అగ్రనేతలు?

- మొదటి పేజీ తరువాయి

వివాదం కారణంగానే వారు ఈసారి వేడుకలకు దూరంగా ఉన్నారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ నుంచి అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడనప్పటికీ, ఇద్దరు నేతలు సోషల్ మీడియా ద్వారా దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే పార్టీ ప్రధాన కార్యాలయంలో, రాహుల్ గాంధీ ఇందిరా భవన్‌లో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. "గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో సాధించుకున్న ఈ స్వేచ్ఛ మనందరి బాధ్యత" అని రాహుల్ పేర్కొన్నారు.
అయితే, లోక్‌సభ ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ ఎర్రకోట వేడుకలకు గైర్హాజరు కావడంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ ఇది జాతీయ వేడుక అని, మోదీపై వ్యతిరేకతతో రాహుల్ దేశ వ్యతిరేక వైఖరి ప్రదర్శిస్తున్నారని ఎక్స్ వేదికగా విమర్శించారు. ఇది రాజ్యాంగాన్ని, సైన్యాన్ని అవమానించడమేనని ఆయన ఆరోపించారు.

**గతేడాది ఏం జరిగిందంటే..**

గతేడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ వివాదం మొదలైంది. క్యాబినెట్ మంత్రి హోదా ఉన్న రాహుల్ గాంధీకి ప్రొటోకాల్ ప్రకారం ముందు వరుసలో సీటు కేటాయించాల్సి ఉండగా, ఆయనను దాదాపు చివరి వరుసలో కూర్చోబెట్టారు. అప్పుడు ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్‌ను ఐదో వరుసలో ఒలింపిక్ పతక విజేతల వెనుక కూర్చోబెట్టడం తీవ్ర దుమారం రేపింది. అప్పట్లో ఈ విషయంపై రక్షణ మంత్రిత్వ శాఖ వివరణ ఇచ్చింది. ఒలింపిక్ విజేతలను గౌరవించేందుకే సీటింగ్ ఏర్పాట్లలో మార్పులు చేశామని, కొందరు కేంద్ర మంత్రులు కూడా వారి వెనుక కూర్చున్నారని తెలిపింది. అయితే, కాంగ్రెస్ ఈ వివరణను తోసిపుచ్చింది. ఒలింపియన్లకు గౌరవం ఇవ్వాల్సిందేనని, కానీ కేంద్ర మంత్రులు అమిత్ షా, నిర్మలా సీతారామన్ వంటి వారు ముందు వరుసలో ఎలా కూర్చున్నారని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలోనే ఈసారి రాహుల్, ఖర్గే వేడుకలకు హాజరుకాలేదని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## ఎస్నార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**హైదరాబాద్ పెన్ పవర్:** ఎస్నార్ ప్రైమ్ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జోనల్ ఇంచార్జ్ స్నేహలత విచ్చేసి జాతీయ జెండాను ఎగరవేశారు . స్నేహలత మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల దారిలో అందరూ నడవాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరు దేశం కోసం పాటుపడాలన్నారు. విద్యార్థులు మంచి దారిలో నడవాలని అన్నారు. మనకోసం ఎంత ఆలోచిస్తామో అంతే విధంగా దేశం కోసం ఆలోచించాలన్నారు. దేశసేవయే దైవ సేవ అన్నారు. ప్రిన్సిపాల్ పుల్లయ్య మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల మీద ఆధారపడి ఉందని అన్నారు. దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. స్వాతంత్రం కోసం అమరులైన వారందరినీ స్మరించుకోవటం మన బాధ్యత అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనంతగిరి మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**హైదరాబాద్ పెన్ పవర్:** 79వ స్వాతంత్ర దినోత్సవ పర్వదినం సందర్భంగా అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా జరిగినవి, అధ్యక్షులు జెండా ఎగురవేసి స్వాతంత్రోద్యమ విశిష్టతను వివరించారు. ఎంతో మంది ప్రాణత్యాగం మన దేశ స్వతంత్రం అని వారన్నారు.ఇట్టి కార్యక్రమం లో సీనియర్ నాయకులు గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు బానోతు బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు దేగా కొండయ్య, అనంతగిరి మాజీ సర్పంచ్ వెన్నేపల్లి వెంకటేశ్వర్లు, మొగలాయకోట గ్రామ శాఖ కిరణ్ రెడ్డి, మొగలైకోట మాజీ ఉపసర్పంచ్ వీరబాబు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు దస్తగిరి, ఎక్స్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్, వాయిల సింగారం మాజీ సర్పంచ్ పున్నయ్య, గొండ్రియాల గ్రామ శాఖ గొట్టముక్కల బాబురావు, కిష్టాపురం గ్రామ శాఖ జ్ఞానేందర్ రెడ్డి, వాయల సింగారం గ్రామ శాఖ కంటూ వేణు , కిష్టాపురం మాజీ సర్పంచ్ కత్రం నాగేందర్ రెడ్డి అనంతగిరి గ్రామ శాఖ సత్యానందం, కరిసే రవి, అంతయ్య తదితరులు పాల్గొన్నారు..

## 'అమ్మ' అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్... తొలి మహిళగా రికార్డు!

మలయాళ చిత్ర పరిశ్రమలో ఒక చారిత్రక ఘట్టం ఆవిష్కృతమైంది. అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ (అమ్మ) సంస్థ చరిత్రలోనే తొలిసారిగా ఒక మహిళ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు. ప్రముఖ నటి శ్వేతా మేనన్ ఈ అరుదైన ఘనతను సాధించి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. 31 ఏళ్ల 'అమ్మ' ప్రస్థానంలో ఒక నటి అధ్యక్ష పీఠాన్ని అధిరోహించడం ఇదే ప్రథమం.కొచ్చిలో శుక్రవారం జరిగిన ఎన్నికల్లో ఆమె తన సమీప ప్రత్యర్థి, నటుడు దేవన్‌పై విజయం సాధించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగిన ఓటింగ్‌లో, మొత్తం 506 మంది సభ్యులకు గాను 298 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం వెల్లడించిన ఫలితాల్లో శ్వేతా మేనన్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షురాలిగా లక్ష్మీ ప్రియ, జనరల్ సెక్రటరీగా అన్సిబా హాసన్, జాయింట్ సెక్రటరీగా కుక్కు పరమేశ్వరన్ ఎన్నికయ్యారు.వాస్తవానికి ఈ ఎన్నికలు 2027లో జరగాల్సి ఉంది. అయితే, గత ఏడాది నటీమణులపై లైంగిక ఆరోపణల వివాదాల నేపథ్యంలో, నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి అధ్యక్షుడు మోహన్‌లాల్ తన పదవికి రాజీనామా చేశారు. దీంతో 'అమ్మ' సంస్థకు ముందుగానే ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. గతంలో ఎం.జి. సోమన్, మధు, మోహన్‌లాల్ వంటి ప్రముఖులు ఈ సంస్థకు అధ్యక్షులుగా వ్యవహరించారు.1994లో 'ఫెమినా మిస్ ఇండియా ఏషియా పసిఫిక్'గా నిలిచిన శ్వేతా మేనన్, 'అనస్వరం' చిత్రంతో వెండితెరకు పరిచయమయ్యారు. మలయాళంతో పాటు హిందీ, తమిళ, తెలుగు చిత్రాల్లోనూ నటించి గుర్తింపు పొందారు. తెలుగు ప్రేక్షకులకు ఆమె 'ఆనందం' సినిమాలో ప్రత్యేక గీతంలో, 'జూనియర్స్', నాగార్జున నటించిన 'రాజన్న' వంటి చిత్రాల ద్వారా సుపరిచితురాలే.

# కొత్తగూడెం ఏరియాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**హైదరాబాద్ పెన్ పవర్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో జిఎం ఎం.షాలేం రాజు జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్ రుద్రంపూర్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రసంగించారు.

ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా ఎస్ ఈ డబ్ల్యు ఏ అధ్యక్షురాలు జి.మధుర వాణి, కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి యూనియన్ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జే. గట్టయ్య, ఐఎన్టియూసి యూనియన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, కొత్తగూడెం ఏరియా అధికారుల సంఘం జాయింట్ సెక్రెటరీ ఉపేందర్ బాబు, ఎస్.ఓ. టు జిఎం.జివి కోటి రెడ్డి, ఏరియా ఇంజినీర్ కే.సూర్యనారాయణ రాజు, ఏజీఎం(ఫైనాన్స్) కే.హన సమలత, ఏ.జి.ఎం(సివిల్) సిహెచ్.రామకృష్ణ, డిజిఎం(పర్సనల్) జివి.మోహన్ రావు, డిజిఎం(ఐఈడి) ఎన్.యోహాన్, ప్రాజెక్ట్ ఆఫీసర్ జీకే ఓసి ఎం.శ్రీ రమేష్, ఏజెంట్ రామ్ భరోస్ మహాతో పాటు వివిధ విభాగాల అధిపతులు అధికారులు పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది ఉద్యోగులు వివిధ పాఠశాలల విద్యార్థులు కాంట్రాక్ట్ కార్మికులు ఇతర యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# త్యాగధనుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

### ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు మద్దెల

### నిమ్మలగూడెం పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**హైదరాబాద్ పెన్ పవర్:** స్వాతంత్ర సమరంలో అమరులైన త్యాగధనుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకోవాలని నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు.

79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. గాంధీ అంబేద్కర్ నెహ్రూ వల్లభాయ్ పటేల్ బాలగంగాధర్ తిలక్ లాల్ బహదూర్ శాస్త్రి అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ ఆజాద్ చంద్రశేఖర్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ లాంటి వీరులు త్యాగధనులు తమ జీవితాలను పణంగా పెట్టి బ్రిటిష్ వారితో పోరాడి లాఠీ దెబ్బలు తిని జైళ్లల్లో మగ్గి తమ ప్రాణాలను సైతం ధారపోసి బ్రిటిష్ వారిని తరిమి కొట్టి మనకు స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టడంలో అమరులైన త్యాగదనుల జీవితాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.

భారత రాజ్యాంగ సృష్టికర్త భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కన్న కలలను సాకారం చేసినప్పుడే మనకు నిజమైన స్వాతంత్రం సిద్ధించినట్లని పేర్కొన్నారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు రన్నింగ్ మ్యూజికల్ చైర్ పాటలు స్కిప్పింగ్ డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ సొంత సౌజన్యంతో బహుమతులను అందజేశారు. అంతేకాకుండా తరగతిలో క్రమశిక్షణను ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు కూడా బహుమతులను అందజేశారు. ఈ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, మాజీ ఎంపీటీసీ సభ్యులు తుంపురు రాములు, సహ ఉపాధ్యాయులు ఎండి షఫీ అహ్మద్, పాఠశాల సిబ్బంది లావణ్య, రజిత, నరేష్ లతోపాటు, అంగన్వాడి టీచర్ తుంపురు ప్రమీల, ఆశ వర్కర్ బండి సరోజ, గ్రామ పెద్దలు బడుగు నాగేశ్వరరావు, బండి రమేష్, ఉప్పర్ల వెంకటి, బరగడి అరుణ, బరగడి లక్ష్మి, బరగడి మణి, పాలకుర్తి వెంకట లక్ష్మణరావు, పాలకుర్తి జోగారావు, బండి పుల్లమ్మ, మేదరి గోపి, ఉప్పర్ల హుస్సేన్, తుంపురు పద్మ, బరగడి స్వామి విద్యార్థిని విద్యార్థులందరూ పాల్గొన్నారు.

# లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయం





**హైదరాబాద్ పెన్ పవర్:**
లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ సేవలు అభినందనీయమని డాక్టర్ సుబ్బారావు అన్నారు.79వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ను మండల పరిధిలోని మొగలాయి కోట గ్రామంలో ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాలకు ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ బహుకరించారు.ఈ సందర్భంగా డా.సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులకు తాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ అందజేయడమే కాక జీవిత కాలం ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ సిస్టమ్ భాధ్యత తీసుకోవడం హర్షణీయం అన్నారు.సామాజిక సేవా కార్యక్రమాలు నిర్విరామంగా అందించే లక్ష్యంతో ఫౌండేషన్ ప్రారంభించడం శుభపరిణామం అన్నారు.లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ ప్రారంభంకు ముందే వారి జ్ఞాపకార్ధంగా వారసులు గ్రామంలో 5లక్షల వ్యయంతో కళావేదికను నిర్మించడమే కాకుండా గ్రామంలో ఓ పేద కుటుంబానికి చెందిన వ్యక్తికి ఆరోగ్య ఖర్చులను అందజేసి ఆ కుటుంబానకి ఆసరాగా నిలబడ్డారన్నారు.చేయూత సేవలు మాటల్లో చెప్పలేనిదని,చేతుల్లో చేసి చూపించడం అభినందనీయమన్నారు.ఫౌండేషన్ పేరుతో పేదల కుటుంబాలు వెలుగులు నింపుతూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రజలందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు.లింగం కోటమ్మ రాఘవరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ లింగం రాఘవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డిల స్ఫూర్తితో లింగ యమున జయరెడ్డి సహకారంతో పేదలకు చేయూత అందించాలనే ఫౌండేషన్ స్థాపించినట్లు ఆయన తెలిపారు.నిస్వార్థ సేవే ఏకైక నినాదంతో ఫౌండేషన్ కార్యకలాపాలు కొనసాగుతాయని అన్నారు.మత,కుల,రాజకీయ నేపథ్యంతో సంబంధం లేకుండా కేవలం సమాజ సేవ కోసం ఆవిర్భావించిన ఫౌండేషన్ అందుకు అనుగుణంగానే సేవా తత్పరతను చాటిచెబుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ వెంకటేష్, సింగారెడ్డి నారాయణరెడ్డి,సింగారెడ్డి రోషి రెడ్డి,గాయం అప్పి రెడ్డి, సింగారెడ్డీ శివనారాయణ రెడ్డి,కోండ్రు అనిల్,లింగ హనుమారెడ్డి,జయరాజు,శ్రీకాంత్,మధు,వెంక టేశ్వర్లు,లింగా జానికమ్మ,లింగ రామతారక,వెనెపల్లి చందర్రావు, విజయ రావు,లింగా చైతన్య,లింగా రాజశేఖర్ రెడ్డి,లింగా బిక్షం రెడ్డి పాల్గొన్నారు.

# పైకి ఎగరాల్సిన జాతీయ పతాకం క్రిందకు ఒరిగిన వైనం.






**జెండా కట్టడంలో వైఫల్యం అధికారులు, సిబ్బంది. నిర్లక్ష్యం మండల పరిషత్ కార్యాలయం ఐసిడిఎస్ కార్యాలయం వద్ద దర్శనమిచ్చిన పతాకాలు.**

**చింతపల్లి పెన్ పవర్ ఆగష్టు 15: -** చింతపల్లి మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎగారాల్సిన మువ్వన్నెల జాతీయ జెండాలు పైకి ఎగురకుండా, కిందకి దిగిన సంఘటన చింతపల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించగా, ఇందుకు బిన్నంగా చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. శుక్రవారం నిర్వహించిన ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కోరాబు అనూష దేవి జాతీయ జెండా ఎగుర వేసేందుకు సిద్ధపడ్డారు. ఈ క్రమంలో త్రాడును కిందకు లాగే సమయంలో, పైకి ఎగరాల్సిన జాతీయ జెండా క్రిందకు దిగింది. సంబంధిత అధి కారులు జెండాను కట్టడంలో వైఫల్యం చెందడమే ఇందుకు ప్రధాన కారణం. జెండా ఎగురుతుందనుకొనే సమయంలో కార్యక్రమానికి విచ్చేసిన అందరూ సెల్యూట్ చేయసాగారు. ఈ క్రమంలో జాతీయ జెండా సక్రమంగా అమర్చక పోవడంతో, కట్టిన జెండా విడిపోయి తాడు పైకి, జెండా కిందకు దిగడంతో కార్యక్రమానికి విచ్చేసిన వారంతా అవాక్కయ్యారు. ఈ నేపథ్యంలో జెండా కట్టిన స్తంభాన్ని మరలా దించి సక్రమమైన రీతిలో ఏర్పాటు చేయడంతో మండల పరిషత్ అధ్యక్షురాలు అనూష దేవి పతాకావిష్కరణ చేశారు

# "హర్ ఘర్ తిరంగా" స్టాల్‌కు మంత్రులు, కలెక్టర్ నుంచి ప్రశంసలు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 15 :** పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం నిర్వహిం చిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'హర్ ఘర్ తిరంగా' స్టాల్ సందర్శకులను ఆకట్టుకుంటోంది. సమా చార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ స్టాల్‌లో జాతీయ పతాకం ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల జీవితం, జాతి గౌరవాన్ని ప్రతిబింబించే చిత్రాలు, సమాచారాన్ని ప్రదర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాల ఫోటోలు కూడా ఈ ప్రదర్శనలో భాగమయ్యాయి. జాతీయ పతాక రూపకర్త పింగళి వెంక య్య, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జీవితం విశేషాలను పోస్టర్ల రూపంలో అందించారు.

ఉప సంచాలకులు కె. సదారావు, సహాయ సంచాలకులు డి. రమేష్ నేతృత్వంలో అధికారులు, సిబ్బంది ప్రదర్శన ఏర్పాట్లలో చురుకుగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్టాల్‌ను సందర్శిం చారు, పొందుపరిచిన సమాచారం, జాతి నాయకుల చరిత్రలపై వారు ఆసక్తి చూపించి, సమాచార శాఖ అధికారులను అభినందించారు.

# ఏకలవ్య పాఠశాల తరలింపుకు శరవేగంగా కసరత్తు

ముంచంగిపుట్టు ఏకలవ్యను నూతన భవనాలను పరిశీలించిన ఓఎస్డీ మూర్తి.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.** ముంచంగిపుట్టు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల నూతన భవన సముదాయాన్ని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఓఎస్డీ మూర్తి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ఆదేశాలతో ఏకలవ్య నూతన భవనాలను పరిశీలించామని, పెదబయలు వైటీసీలో కొనసాగుతున్న ముంచంగిపుట్టు ఏకలవ్యలో విద్యార్థిని, విద్యార్థులు వర్షాకాలంలో వసతులు సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలోనే శరవేగంగా పాఠశాల తరలింపుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ ముంచంగిపుట్టు ఎస్ఎంసి కమిటీ ఆయనతో భేటీ అయ్యి త్వరగా పాఠశాల తరలింపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేయగా ఆయన సానుకూలంగా స్పందించి పాఠశాల తరలింపుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముంచంగిపుట్టు ఏకలవ్య ప్రిన్సిపాల్ సుమన్, పాఠశాల సిబ్బంది, ఎస్ఎంసి సభ్యులు పాల్గొన్నారు.

# గిరి సమస్యల పరిష్కార సభలకు వేదిక రచ్చబండ

సర్పంచ్ కమల



**దుంబ్రిగుడ, పెన్ పవర్, ఆగష్టు 15:** గ్రామ సభలకు రచ్చబండ వేదికగా నిలుస్తుందని తూటంగి పంచాయతీ సర్పంచ్ గడ్డంగి కమల అన్నారు. తూటంగి పంచాయతీ పరిధిలో గల జరాయి, దాతురు గ్రామాల్లో 15 వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించిన రచ్చబండలను శుక్రవారం కొబ్బరి కాయలు కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డంగి కమల మాట్లాడుతూ రచ్చబండ అనేది గ్రామంలో ఏ సభలు, సమావేశాలు నిర్వహించాలన్న చాలా ఉపయోగపడుతుందని చెప్పారు. అంతే కాకుండా గ్రామంలోని ఏ పనులు చేసుకోవాలన్న రచ్చబండలో కూర్చొని చర్చించుకునేందుకు వీలుగా ఉంటుందని చెప్పారు. ఈ రచ్చబండలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుంతూరు సుబ్బారావు, సూపర్ సర్పంచ్ గడ్డంగి లక్ష్మణ్, వార్డు సభ్యులు బాలన్న, సీత, బిజెవైఎం నాయకులు వై ఎస్ బోస్, జనసేన నాయకులు మజ్జి విఎస్ చక్రధర్, వంజే రమేష్, గోమంగి కృష్ణారావు, జరాయి గ్రామస్థులు మామిడి ఆనందరావు, మాధవరావు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**చింతపల్లి పెన్ పవర్ ఆగష్టు 15 :-** చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్‌ఎం.విజయభారతి అధ్యక్షతన 79 వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి.

ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ ఈ స్వాతంత్ర్యం మనకు 1947 ఆగస్టు 15 న వచ్చిందని విద్యార్థులకు గుర్తుచేస్తూ ఈ స్వాతంత్ర్యం రావటానికి ఎందరో మహనీయుల త్యాగాల పునాదులపై నిర్మితమైన స్వాతంత్ర్య ప్రజాస్వామ్య సౌధము మన దేశము. మన మువ్వన్నెల జెండా సగర్వంగా రెపరెపలాడుతుంది అంటే ఆ త్యాగధనుల ఆత్మార్పణల ఫలితమే. దేశా ఐక్యత, సౌభాగ్యాల సాధనలో ప్రతి ఒక్కరం భాగస్వాములు కావాలి. మన స్వాతంత్రపు హక్కును వినియోగించుకుంటూ ఇతరుల స్వాతంత్రంపై భంగం కలగకుండా చూసుకుంటూ దేశ సమగ్రతకు, సార్వభౌమత్వానికి ఎట్టి పరిస్థితులలో భంగం కలగకుండా ఒకే తాటిపై ఉండటం మన బాధ్యత అని ఆమె ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థిని, విద్యార్థులు స్వాతంత్ర్య వేడుకను విజయవంతం చేశారు.

# లంబసింగి ఘాట్ రోడ్డుపై భారీ చెట్లులు కూలి రవాణా అంతరాయం

రెండు గంటల అనంతరం ట్రాఫిక్ పునరుద్ధరణ.



**చింతపల్లి పెన్ పవర్ ఆగస్టు 15:-** చింతపల్లి మండలంలో లంబసింగి ఘాట్ రోడ్డు చింతపల్లి%-%నర్సీపట్నం రహదారిపై శుక్రవారం ఉదయం మూడు భారీ వృక్షం లు కూలి అడ్డుగా పడింది. ఈ ఘటనతో మార్గంలో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పర్యాటకులు, స్థానిక ప్రయాణికులు రెండు వైపులా ఇరుక్కుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాల కారణంగా మట్టి తడిసిపోవడంతో వృక్షం వేరులు సహా నేలమట్టమై రహదారిని మూసివేసినట్లు ప్రయాణికులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే చింతపల్లి పోలీసు సిబ్బంది, అటవీ శాఖ సిబ్బంది, స్థానిక గ్రామస్తులు సంఘటనా స్థలానికి చేరుకొని గొడ్డళ్లు, రంపాలు ఉపయోగించి కొమ్మలను తొలగించారు. రహదారిపై పెద్ద బండ రాళ్లు పడిపోవడంతో దాదాపు రెండు గంటల శ్రమ అనంతరం చెట్టును పూర్తిగా తొలగించడంతో ట్రాఫిక్ పునరుద్ధరించబడింది. ఈ ఘటన పర్వత ప్రాంత రహదారుల్లో వర్షాకాలంలో వృక్షాలు కూలే ప్రమాదం ఎంత ఎక్కువగా ఉంటుందో మళ్లీ చాటిచెప్పింది. అధికారులు వర్షాకాలంలో ప్రయాణికులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# సెల్లుంపుట్టు పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.** మండలంలో గల జర్రేలా పంచాయతీ, సెల్లుంపుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పాంగి భీమరాజు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ధర్మారావు, సహోపాధ్యాయులు రెయ్యల కామేష్, మోహన్ ల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. స్వాతంత్ర్య వేడుకల్లో అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి ఏకపాత్రాభినయం ప్రదర్శించిన ఐదవ తరగతి విద్యార్థులు మంజునాథన్, రమ్యశ్రీలతోపాటుగా స్వాతంత్ర దినోత్సవానికి సంబంధించి విద్యార్థినిలు కవిత, ఇందు, రమ్యశ్రీ ప్రదర్శించిన స్వాతంత్ర దినోత్సవ బుర్రకథ బహుధా ప్రశంసనీయంగా మారాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం ధర్మారావు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కొరకు అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాల త్యాగలను స్మరించుకుంటూ, దేశభక్తి భావం కలిగి ఉండాలని విద్యార్థులను సూచించారు. 1947 ఆగస్టు 15 రోజున వందల ఏళ్ళ బానిసత్వం నుంచి భారతదేశం విముక్తి పొందింది అన్నారు. దానికి గుర్తుగా స్వాతంత్ర్య అనంతరం నేటి వరకు ప్రతి ఏటా జెండా పండుగ జరుపుకుంటున్న మని తెలిపారు. తదనంతరం ఉపాధ్యాయుడు కామేష్ మాట్లాడుతూ.. ఈరోజు మనకందరికీ చాలా ప్రత్యేకమైన రోజు అని, భారతదేశ స్వేచ్ఛ కొరకు పోరాడిన మన ధైర్య స్వతంత్ర సమరయోధులను గౌరవించుకోవటానికి ఈ దినోత్సవం జరుపుకుంటామన్నారు. జాతీయ జెండా త్రివర్ణ పథకం ఒక విశిష్టతను విద్యార్థులకు వివరించారు. తదనంతరం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ భీమరాజు మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న యునైటెడ్ కింగ్డమ్ నుండి దేశం స్వాతంత్రం పొందినందుకు దాని స్మారకంగా ప్రతి ఏటా ఆగస్టు 15 స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటామన్నారు. 1947 తర్వాత శాసన సర్వభౌమాధికారం భారత రాజ్యాంగ సభకు బదిలీ చేయబడింది అన్నారు. ప్రతి ఒక్కరు దేశం పట్ల భక్తి కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రదర్శనలు పట్ల ప్రశంసలు కురిపించారు. అదేవిధంగా భవిష్యత్తులో జరగబోయే అన్ని కార్యక్రమాల్లో తమ వంతుగా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. పాఠశాల సిబ్బంది రుకునా, పార్వతి, దోనమ్మ లతో పాటుగా ఎస్ఎంసి కమిటీ సభ్యులు పరమేష్, డొంబు, పరశురాం, మహేష్, కుమారి పాల్గొన్నారు.

# శేమునాపల్లి లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**చోడవరం పెన్ పవర్ ఆగష్టు 15:** చోడవరం మండలం శేమునాపల్లి గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ పంచాయితీ సెక్రటరీ మోహన్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఎగరవేసి, తదనంతరం విలేజ్ లో ఉన్నటువంటి ఎంపీపీ స్కూల్ వద్ద స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో స్కూల్ చైర్మన్ భాస్కరరావు జెండా ఎగరవేశారు ముఖ్య అతిథులుగా సర్పంచ్ బోగేష్, ఎక్స్ సర్పంచ్ జయప్రకాష్, టిడిపి సీనియర్ నాయకులు దాడి వెంకట అప్పారావు, కృష్ణ, దాడి రమేష్ జనసేన నాయకులు యల్లపు సురేష్, ప్రశాంత్, యర్రా, సాయి, దాడి కోటి, రాము తదితర నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# "దుంబ్రిగుడ"లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**దుంబ్రిగుడ, పెన్ పవర్, ఆగష్టు 15:** 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని మండల కేంద్రమైన దుంబ్రిగుడ తో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాల అధికారులు పాఠశాలల్లో ఉపాధ్యాయులు పంద్రాగస్టు వేడుకలను శుక్రవారం త్రివర్ణ జెండాను ఎగురవేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో దుంబ్రిగుడ కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ త్రివేణి జాతీయ జెండాను ఎగురవేయగా మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ బాగా ఈశ్వరి, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ పాపి నాయుడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి పాంగి రాంబాబు, కిల్లోగుడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి నజీబ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అప్పలనాయుడు, గిరిజన సంక్షేమ శాఖ బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శెట్టి ప్రభుదాస్, గిరిజన సంక్షేమ శాఖ బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సునీత, విద్యాశాఖ కార్యాలయంలో విద్యాశాఖ అధికారి శెట్టి సుందర్ రావు, కించుమ0డ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు గెన్ను అదేవిధంగా కిల్లోగుడ ఆంగ్ల బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు సుజాత త్రివర్ణ జండాలను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఇక్కడి మండలంలోని గల వివిధ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆయా పాఠశాలల అధ్యాపక సిబ్బంది గడిచిన వారం రోజుల క్రితం నిర్వహించిన వివిధ క్రీడా పోటల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపిక బహుమతులను అందజేశారు. అనంతరం ఆయా పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ఆనంద్ ఉత్సవంగా జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక అధికారులు, వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పలు సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్లుంపుట్టు పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 15.** మండలంలో గల జర్రేలా పంచాయతీ, సెల్లుంపుట్టు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పాంగి భీమరాజు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం ధర్మారావు, సహోపాధ్యాయులు రెయ్యల కామేష్, మోహన్ ల ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. స్వాతంత్ర్య వేడుకల్లో అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ లక్ష్మీబాయి ఏకపాత్రాభినయం ప్రదర్శించిన ఐదవ తరగతి విద్యార్థులు మంజునాథన్, రమ్యశ్రీలతోపాటుగా స్వాతంత్ర దినోత్సవానికి సంబంధించి విద్యార్థినిలు కవిత, ఇందు, రమ్యశ్రీ ప్రదర్శించిన స్వాతంత్ర దినోత్సవ బుర్రకథ బహుధా ప్రశంసనీయంగా మారాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం ధర్మారావు మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యం కొరకు అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు ప్రాణాల త్యాగలను స్మరించుకుంటూ, దేశభక్తి భావం కలిగి ఉండాలని విద్యార్థులను సూచించారు. 1947 ఆగస్టు 15 రోజున వందల ఏళ్ళ బానిసత్వం నుంచి భారతదేశం విముక్తి పొందింది అన్నారు. దానికి గుర్తుగా స్వాతంత్ర్య అనంతరం నేటి వరకు ప్రతి ఏటా జెండా పండుగ జరుపుకుంటున్న మని తెలిపారు. తదనంతరం ఉపాధ్యాయుడు కామేష్ మాట్లాడుతూ.. ఈరోజు మనకందరికీ చాలా ప్రత్యేకమైన రోజు అని, భారతదేశ స్వేచ్ఛ కొరకు పోరాడిన మన ధైర్య స్వతంత్ర సమరయోధులను గౌరవించుకోవటానికి ఈ దినోత్సవం జరుపుకుంటామన్నారు. జాతీయ జెండా త్రివర్ణ పథకం ఒక విశిష్టతను విద్యార్థులకు వివరించారు. తదనంతరం పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ భీమరాజు మాట్లాడుతూ.. 1947 ఆగస్టు 15న యునైటెడ్ కింగ్డమ్ నుండి దేశం స్వాతంత్రం పొందినందుకు దాని స్మారకంగా ప్రతి ఏటా ఆగస్టు 15 స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటామన్నారు. 1947 తర్వాత శాసన సర్వభౌమాధికారం భారత రాజ్యాంగ సభకు బదిలీ చేయబడింది అన్నారు. ప్రతి ఒక్కరు దేశం పట్ల భక్తి కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు, విద్యార్థుల ప్రదర్శనలు పట్ల ప్రశంసలు కురిపించారు. అదేవిధంగా భవిష్యత్తులో జరగబోయే అన్ని కార్యక్రమాల్లో తమ వంతుగా పాఠశాలకు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రుకునా, పార్వతి, దోనమ్మ లతో పాటుగా ఎస్ఎంసి కమిటీ సభ్యులు పరమేష్, డొంబు, పరశురాం, మహేష్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన సచివాలయం సిబ్బందికి సన్మానం...



గూడెం కొత్తవీధి, పెన్ పవర్, ఆగస్టు 15:స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా రింతాడ గ్రామ పంచాయితీ కార్యాలయంలో శుక్రవారం సచివాలయం వ్యవస్థ ఏర్పాటు నుంచి ఐదేళ్లపాటు సేవలందించి బదిలీపై వెళ్లిన సచివాలయం సిబ్బంది కి సర్పంచ్ బొబ్బిలి లక్ష్మి, ఉపసర్పంచ్ సోమేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో మెమోంట్,అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకం,శాలువతో సన్మానించారు. గత ఐదేళ్లు పాటు పంచాయితీ ప్రజలకు అందించిన సచివాలయం సిబ్బంది సేవలను సర్పంచ్ తదితరులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,పెసా గ్రామ కమిటీ సభ్యులు,చింతపల్లి మార్కెట్ యార్డ్ సభ్యులు శరభన్న దొర,టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు కొండబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు బాలరాజు, ఓటమి నాయకులు పాండ్రాజు,వైసిపి నేత లక్ష్మణ్, వెంకట్రావు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# హోంమంత్రి చేతుల మీదుగా సేవ పురస్కార అవార్డు అందుకున్న వార్డెన్ పి సుజాత.



పరవాడ(పెన్ పవర్): ఆగస్టు 15: విధి నిర్వహణలో విశేష ప్రతిభ కనపరిచిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి ఏటా స్వాతంత్ర దినోత్సవం రోజున అందించే ఉత్తమ సేవా పురస్కారానికి పరవాడ సాంఘిక సంక్షేమ ప్రభుత్వ బాలికల వసతి గృహ సంక్షేమ అధికారిని పి. సుజాత ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం అనకాపల్లి ఎన్టీఆర్ క్రీడా మైదానంలో నిర్వహించిన అవార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఆమె హోంమంత్రి అనిత చేతుల మీదగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. వసతి గృహ అభివృద్ధికి, విద్యార్థుల మెరుగైన ఫలితాలు సాధించడంలో, వసతి గృహంలోని విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించే విషయంలో వార్డెన్ కనబరచిన కృషికి ఉత్తమ సేవ అవార్డు లభించింది. వార్డెన్ కు ఉత్తమ సేవా పురస్కారం లభించడం పట్ల వసతి గృహ సంక్షేమ విద్యార్థులు, వార్డెన్ కుటుంబ సభ్యులు, సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత సుజాత మాట్లాడుతూ వసతి గృహ అభివృద్ధికి ఉన్నతాధికారులు, వసతి గృహ విద్యార్థులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు, వివిధ సేవా సంస్థలు,

సహకరించడం వలనే తనకు ఉత్తమ సేవ పురస్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. వసతి గృహ అభివృద్ధికి సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు.

# సృష్టి వరల్డ్ స్కూల్ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు










గాజువాక:పెన్ పవర్, ఆగస్టు 15:ఉక్కునగరంలోగల సృష్టి వరల్డ్ స్కూల్లో భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అసాధారణమైన దేశభక్తి మరియు వికసిత్ భారత్ అనే స్ఫూర్తిదాయకమైన జాతీయ ఇతివృత్తంతో జరుపుకుంది. ఈ కార్యక్రమంలో 800 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రత్యేక ఆహ్వానితులు హాజరైన ప్రేక్షకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పర్యావరణ బాధ్యతను ప్రోత్సహించే మైక్రో ప్లాస్టిక్ స్కిట్, సాయుధ దళాల శౌర్యాన్ని గౌరవించే ధైర్య సైనికుల నివాళి స్కిట్, దేశభక్తిని తలపించే తిరంగా పాట, మాస్ డ్రిల్, ఆకర్షణీయమైన కథక్ నృత్యం మరియు అభివృద్ధి చెందిన భవిష్యత్తు కోసం భారతదేశము యొక్క దార్శినికతను చిత్రీకరించే నేపథ్యం గల వికసిత్ భారత్ నృత్యము, కీబోర్డు వయోలిన్ మరియు గిటార్లతో మిళితం చేసిన స్కూల్ ఆర్కెస్ట్రా ప్రేక్షకులను ఆకర్షించగా మార్షల్ ఆర్ట్స్ ప్రదర్శన ప్రేక్షకుల దృష్టిని మరియు విద్యార్థుల క్రమశిక్షణనకు నిదర్శనంగా నిలిచాయి . టెక్నాలజీ మరియు స్వావలంబనలో భారతదేశం యొక్క పురోగతిని సూచించే వినూత్న రక్షణ నమూనాలైన కామకేజీ డ్రోన్, ఆకాష్ క్షిపణి మరియు బ్రహ్మోస్ ఒక కళ మరియు చేతి పనులు ప్రదర్శన ఫ్రాక్షన్స్ ప్రేక్షకులను ఎంతగానో ఆకర్షించి ప్రశంసలు పొందాయి.

పాఠశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ మేఘన కంభం మాట్లాడుతూ భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న పిల్లలను పెంచడంలో మరియు సృష్టి వరల్డ్ స్కూల్ గొప్ప జాతీయ మరియు ప్రపంచ శ్రేష్టత వైపు నడిపించడంలో నిజమైన భాగస్వాములుగా తల్లిదండ్రులతో చేయి చేయి కలిపి పనిచేయడానికి పాఠశాల నిబద్ధతగా ఉందని పునరుద్ఘాటించారు. పాఠశాల యొక్క బహుళ జాతీయ మరియు ప్రపంచ గుర్తింపు నుండి ప్రారంభ పొందుతూ ప్రతి విద్యార్థిని ఉద్ధరించడంలో తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం కలిసి ముందుకు సాగాలని ఆమె కోరారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ జితేంద్ర నాథ్ సారంగి, విశిష్ట అతిథి డాక్టర్ విజయ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ పి సుశీల రాణి త్రివర్ణ పతాకాన్ని ఎగురువేశారు. అనంతరం ముఖ్య అతిథి డాక్టర్. జితేంద్ర నాథ్ సారంగి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం యొక్క నిజమైన స్ఫూర్తిని అందరికీ గుర్తు చేస్తూ లెక్కలేనన్ని స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గౌరవించడం మరియు దేశం పోరాటం ప్రయాణానికి ప్రతిబింబముగా నిలిచే త్రివర్ణ పతాకం యొక్క ప్రతీకాత్మక పెరుగుదలను అర్థం చేసుకోవాలని అన్నారు. అతిథి డాక్టర్ విజయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నిజంగా అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మించడంలో అంతర్భాగాలుగా తమ ఆవిష్కరణలు సుస్థిరం చేసుకొని సామాజిక బాధ్యతను స్వీకరించాలని ప్రోత్సహించారు. పాఠశాల డైరెక్టర్ పి. సుశీల రాణి మాట్లాడుతూ ఎంతోమంది దేశభక్తులు గొప్ప నాయకులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగాలకు ప్రతిఫలమే మన స్వాతంత్ర్య దినోత్సవం అని, ఎన్ సి సి ఆర్మీ, మరియు నేవీ వింగ్స్ లో బాలబాలికలు చేసిన మార్చ్ ఫాస్ట్ దేశ ఐక్యతకు, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఇ. చంద్రిక, ఎగ్జిక్యూటివ్ ప్రిన్సిపల్ కిరణ్, చీఫ్ అకాడమిక్ హెడ్ సంతోష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేశారు.

# సమాచార శాఖ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉపసంచాలకులు కె.సదారావు**



స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 15 :సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాల కుల వారి కార్యాలయంలో శుక్రవారం ఉద యం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపసంచా లకుల వారి కార్యాలయంలో ఉపసంచాలకులు కె. సదారావు జాతీయ పతాకాన్ని ఆవిష్క రించి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ అధికారులు సిబ్బంది మరియు సెట్విస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గాజువాక పెన్ పవర్, ఆగస్టు 15:మహావిశాఖ నగరపాలక సంస్థ 72వ వార్డు వైస్సార్సిపి కార్యాలయం లో వార్డు ఇన్చార్జ్ సిరట్ల శ్రీనివాస్ అద్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదనరెడ్డి, రమణ రెడ్డి, రామిరెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రావు, గోవింద్, మధు, రాజు, జగన్, మురళి రావు, దీప్తి, శాంతి, జనకమ్మ, ఆది లక్ష్మి, సత్యనారాయణ, శ్రీరాములు, దుర్గ రావు, కుమారి, భాగ్యం, అన్నపూర్ణ, ఈశ్వర్రావు, దొరబాబు, కార్తీక్, గణేష్, వెంకటేశ్వర రాజు, జగన్నాధం, భానుచందర్, సరస్వతి రావు, జయరాం, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



# న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

గాజువాక : పెన్ పవర్, ఆగస్టు 15:పారిశ్రామిక ప్రాంతం న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ కోటేశ్వరరావు ఎస్సై శ్యాంసుందర్ క్రైమ్ ఎస్ఐ అప్పలరాజు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. జండా వందన కార్యక్రమం ఆగస్టు నెలలో ఉద్యోగ విరమణ చేస్తున్న అప్పలరాజు తో చేయించడం విశేషం.




# ఘనంగా 87వ వార్డులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





గాజువాక :పెన్ పవర్, ఆగస్టు 15:మహావిశాఖ నగరపాలక సంస్థ 87వ వార్డు పరిధిలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుమల నగర్, డాలీ ప్లే స్కూల్, వడ్లపూడి మరియు అప్పికొండ లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో, కణితి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బోండా జగన్నాధం ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జండా ఆవిష్కరించి ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ ముందుగా సభ్యులందరకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మన దేశానికి స్వాతంత్రం సాధనలో పోరాడిన వీరులందరని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని పిల్లలకు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన వివిధ కార్యక్రమం లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథులు చేతుల మీదగా బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సాగి విజయరామరాజు, బిజెపి జిల్లా కార్యదర్శి లక్కరాజు సోమరాజు, జనసేన వార్డు అధ్యక్షుడు సిరసపల్లి కనకరాజు, సెక్రటరీ బొట్టా ప్రకాష్, మాజీ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బెల్లంకొండ రాజన్ రాజు సీనియర్ నాయకులు ఆనంద్ కుమార్, కణితి ఈశ్వరరావు, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ధోనీ నా కెరీర్ నాశనం చేశాడు... స్టార్ ఆల్ రౌండర్ సంచలన ఆరోపణ

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమ్ ఇండియా మాజీ కెప్టెన్ ధోనీ అత్యంత విజయవంతమైన సారథుల్లో ఒకడు.. దాదాపు పదేళ్ళు జట్టు టి20, వన్డే కెప్టెన్ గా వ్యవహరించాడు. ఈ క్రమంలో ఎన్నో మరుపురాని విజయాలు అందించాడు. టి20 ప్రపంచ కప్, వన్డే ప్రపంచ కప్ లు సాధించిపెట్టాడు. 2013లో చాంపియన్స్ ట్రోఫీనీ గెలిపించాడు. ఇక, ధోనీ హయాంలో విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ వంటి ఎందరో గొప్ప క్రికెటర్లు జట్టులోకి వచ్చారు. దేశం గర్వించదగ్గ రికార్డులను నెలకొల్పారు. అయితే, ధోనీపైన కొన్ని ఆరోపణలున్నాయి. వాటిలో మాజీ డాషింగ్ ఆల్ రౌండర్ యువరాజ్ సింగ్ తండ్రి యోగ్ రాజ్ సింగ్ ఒకరు. 2011 ప్రపంచ కప్ ఫైనల్లో తన కుమారుడి కంటే ధోనీ ముందుగా బ్యాటింగ్ కు దిగి పేరు కొట్టేశాడనేది ఆయన విమర్శ. ప్రస్తుత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా కొన్నిసార్లు ధోనీని తప్పుబట్టినట్లే కనిపిస్తాడు. మాజీ కెప్టెన్ గురించి పెద్దగా సానుకూలంగా కనిపించడు.

**వారికి జతగా ఇతడు..**

ఇప్పుడు ధోనీపై ఆరోపణలు చేసేవారి జాబితాలో మరో మాజీ క్రికెటర్ చేరాడు. అతడే మాజీ ఆల్ రౌండర్ ఇర్ఫాన్ పఠాన్. ధోనీ కారణంగానే తన అంతర్జాతీయ కెరీర్ నాశనమైందని చెప్పుకొచ్చాడు. బాగా ఆడినా జట్టు నుంచి తనను తప్పించాడని ఆరోపించాడు. ఎడమచేతివాటం స్వింగ్ పేసర్ అయిన ఇర్ఫాన్ 2003-04 ఆస్ట్రేలియా టూర్ కు తొలిసారి ఎంపికయ్యాడు. నాడు అద్భుత ప్రదర్శన చేసిన ఇర్ఫాన్ కీలక ఆటగాడిగా ఎదిగాడు. అయితే, 2009లో అకస్మాత్తుగా జట్టుకు దూరం కాగా, 2012లో చివరి మ్యాచ్ ఆడాడు.

**బాగా ఆడుతున్నా...**

అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించిన సందర్భంగా కూడా ఇర్ఫాన్ పఠాన్ తనకు అవకాశాలు తక్కువగా వచ్చాయని వ్యాఖ్యానించాడు. ఇప్పుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ధోనీనే తనను జట్టులోని తీసుకోలేదని అప్పటి కోచ్ కిర్ స్టెన్ చెప్పాడని తెలిపాడు. అప్పట్లో శ్రీలంక టూర్ లో



ఓ మ్యాచ్ ను ఇర్ఫాన్ పఠాన్ అతడి సోదరుడు యూసుఫ్ పఠాన్ మంచి ఇన్నింగ్స్ ఆడి గెలిపించారు. కానీ, ఆ తర్వాత ఏడాది పాటు పక్కన పెట్టారని, న్యూజిలాండ్ టూర్ లోనూ అవకాశం ఇవ్వలేదని ఇర్ఫాన్ వాపోయాడు. దీనికి కారణం ఏమిటని కిర్ స్టెన్ ను అడగ్గా.. కొన్ని విషయాలు మన చేతుల్లో ఉండవని, తుది జట్టు ఎంపిక అధికారం కెప్టెన్ దే అని సమాధానం ఇచ్చినట్లు చెప్పాడు. రెండో కారణంగా.. ఏడో స్థానంలో బ్యాటింగ్ ఆల్ రౌండర్ ఉండాలని జట్టు భావిస్తున్నట్లు తెలిపాడు. ఆ ప్లేస్ యూసుఫ్ పఠాన్ కు ఇచ్చారు. అలా టీమ్ ఇండియాకు తాను దూరం అయినట్లు.. ఏది ఏమైనా తుది జట్టు ఎంపిక అధికారం కెప్టెన్ దే అని తాను ఒప్పుకొంటున్నానని చెప్పాడు.

**వాస్తవం ఇది...**

ఇర్ఫాన్ పఠాన్ ప్రతిభావంతుడే. మంచి స్వింగ్ బౌలర్ కూడా. అయితే, కాలక్రమంలో స్వింగ్ ను కోల్పోయాడు. మరీ ముఖ్యంగా గ్రెగ్ చాపెల్ టీమ్ ఇండియా కోచ్ గా వచ్చాక ఇర్ఫాన్ కెరీర్ తో ఆడుకున్నాడు. బౌలర్ గా కంటే బ్యాట్స్ మన్ గా అతడికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాడు. చివరకు ఏ విధంగానూ జట్టుకు ఉపయోగకారి కాకుండా పోయాడు. చోటు కోల్పోయాడు.

# వజ్రాల వేటలో మహిళకు అదృష్టం.. విలువ ఎంతంటే?






**హైదరాబాద్ పెన్ పవర్:** చాలామంది కోటీశ్వరులు అవ్వడానికి ఏవేవో చూస్తూ ఉంటారు. కానీ కొంతమందికి మాత్రం ఏమి చేయకుండానే అదృష్టం తలుపు తడుతుంది. అలా వెతకపోయిన తీగ కాళ్లకు తగిలినట్లు.. అప్పుడప్పుడు అదృష్టం అనుకోకుండానే మన ఇంటి తలుపు తట్టేస్తుంది. అలా తాజాగా ఓ మహిళకు కూడా ఇదే జరిగింది. అయితే ఈ మహిళ అలా నడుస్తూ వెళుతుండగా దాదాపు లక్షల విలువ చేసే రాయి కాళ్లకు తగిలిందట. ఇదేంటి అని పైకి తీసి చూడగా వజ్రం..అక్షరాల లక్షలు ఖరీదు చేసే వజ్రం.. ఆమె చేతిలో ఆ వజ్రాన్ని చూసి తెగ మురిసిపోయింది. మరి ఇంతకీ ఆ మహిళ ఎవరు..? ఆమెకు దొరికిన వజ్రం ఖరీదు ఎంత ?అనేది ఇప్పుడు తెలుసుకుందాం..చాలామంది పార్కుకి ఎందుకు వెళ్తారు.. మనసు ఉల్లాసంగా ఉంచుకోవడం కోసమో.. లేక ప్రశాంతమైన వాతావరణంలో గడపడం కోసమో.. లేక నేచర్ ని ఎంజాయ్ చేస్తూ అలా వాకింగ్ చేయడం కోసమో వెళ్తారు. కానీ ఇప్పుడు మనం చెప్పుకోబోయే ఈ పార్క్ కి మాత్రం వజ్రాల వేటకోసమే వెళ్తారట. అవును మీరు వినేది నిజమే. ఈ పార్కు వజ్రాల వేటకు ఫేమస్.. ఎందుకంటే ఇక్కడ ఇప్పటికే చాలా వజ్రాలు దొరికాయట.అందుకే చాలామంది అక్కడి ప్రజలు డబ్బులు చెల్లించి మరీ ఆ పార్కుకి వెళ్లి ఏదైనా వజ్రం దొరకక పోతుందా.. తమ అదృష్టం తలుపు తట్టకపోతుందా అని ఎన్నో ఆశలు పెట్టుకొని ఆ పార్కులో వజ్రాల వేట చేస్తూ ఉంటారట. అయితే డబ్బులు కట్టి పార్కులోకి వెళ్లి వజ్రాల కోసం వెతికిన ప్రతి వారికి ఆ వజ్రాలు దొరకవు.ఎవరో కొందరికి మాత్రమే దొరుకుతాయి. కానీ ఇప్పటివరకు ఆ పార్కులో చాలామందికి వజ్రాలు దొరికాయట.

ఇక ఆ పార్కు పేరు ఏంటంటే అమెరికాలోని అర్కన్సాస్ స్టేట్ పార్క్. ఈ పార్కు వజ్రాలవేట కి ఫేమస్.. 37 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ పార్కులోకి చాలామంది ప్రతిరోజు వజ్రాల వేట కోసం వస్తారట. ఇక వజ్రాల కోసం వెళ్ళిన ప్రతి ఒక్కరు 15 డాలర్లు చెల్లించి ఆ తర్వాత వజ్రాల వేట ప్రారంభించవచ్చుట.. తాజాగా అలా వెళ్ళిన 31 ఏళ్ల మిషెర్ ఫాక్స్ అనే మహిళకు దాదాపు రూ.24 లక్షల ఖరీదు చేసే ఒక వజ్రం దొరికింది. ఆ మహిళా అర్కన్సాస్ స్టేట్ పార్కులో అలా నడుస్తూ వెళ్తుండగా ఏదో కాలికి రాయి తగిలింది అని, దాన్ని పైకి తీసి చూడగా 2 క్యారెట్ల తెల్లటి వజ్రం అని తేలింది.

ఇక దాని విలువ సుమారు 27 వేల డాలర్లు (అంటే మన ఇండియన్ కరెన్సీ లో 24 లక్షలు అని) అంచనా వేస్తున్నారు. అయితే పెళ్లి కానీ ఆ మహిళ కి 24 లక్షల ఖరీదు చేసే వజ్రం దొరకడంతో ఆమె ఆనందానికి అవధులు లేవు.ఆ వజ్రాన్ని చేతిలో పట్టుకొని మురిసిపోతూ ఈ వజ్రాన్ని నా ఎంగేజ్మెంట్ రింగులో పెట్టుకుంటా అంటూ తెగ సంబరపడిపోతుంది.. అయితే ప్రతి ఏడాది ఈ అర్కాన్సస్ స్టేట్ పార్క్ కి లక్షలాదిమంది డబ్బులు చెల్లించి వజ్రాల వేటకు వస్తారట. అలా ఈ ఏడాది దాదాపు 350 కి పైగా మందికి వజ్రాలు దొరికాయట.

# గగనతలంలో భారత్-పాక్ యుద్ధవిమానాలు ఢీకొన్నాయి.. : ట్రంప్

**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. గత ఆరు నెలల కాలంలో ప్రపంచవ్యాప్తంగా ఆరు యుద్ధాలను తాను నిలువరించానని, అందులో భారత్-పాకిస్థాన్ మధ్య తలెత్తిన ఘర్షణ కూడా ఒకటని ఆయన పేర్కొన్నారు. త్వరలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో జరగనున్న భేటీకి సిద్ధమవుతున్న వేళ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

**అణు యుద్ధం అంచున భారత్-పాక్**

ట్రంప్ ప్రకారం భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్ర స్థాయికి చేరాయి. ఆ సమయంలో రెండు దేశాలు అణు యుద్ధానికి దాదాపు సిద్ధమయ్యాయని ఆయన వెల్లడించారు. "గగనతలంలో రెండు దేశాల యుద్ధ విమానాలు ఢీకొన్నాయి. ఆరు నుంచి ఏడు విమానాలు నేలకూలాయి. ఆ పరిస్థితుల్లో మేము జోక్యం చేసుకొని ఘర్షణను ఆపాం" అని ట్రంప్ వైట్‌హౌస్‌లో వెల్లడించారు. ఆయన మాటల ప్రకారం, అమెరికా జోక్యం లేకపోతే రెండు దేశాల మధ్య అణు యుద్ధం జరిగి ఉండేదని భావన కలిగించారు.

**ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన భారత్**

అయితే ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యలను భారత్ గతంలోనే గట్టిగా ఖండించింది. పుల్వామా దాడి తర్వాత భారత్ చేపట్టిన "ఆపరేషన్ సింధుర్" ద్వారా పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్ తర్వాత ఏ దేశం తమ నిర్ణయాన్ని ప్రభావితం చేయలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టంగా తెలిపారు. "మా



లక్ష్యాలను సాధించిన తర్వాతే ఆపరేషన్‌కు విరామం ఇచ్చాం" అని లోక్‌సభలో మోదీ అన్నారు. భారత్ ఒక స్వతంత్ర దేశమని, దాని భద్రతా నిర్ణయాలను ఏ దేశం నిర్దేశించలేదని ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టమైంది.

**ట్రంప్-పుతిన్ భేటీపై ఆసక్తి**

ట్రంప్ తన వ్యాఖ్యలతో అంతర్జాతీయ దృష్టిని తనపైకి మరల్చుకున్నారు. ఆయన త్వరలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ కానున్నారు. ఈ భేటీ ఆగస్టు 15న అలాస్కాలోని యాంకరేజ్‌లో ఎల్మెండోర్ఫ్-రిచర్డ్సన్ బేస్‌లో జరగనుంది. ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి ముగింపు పలకడానికి తాను కృషి చేస్తున్నానని ట్రంప్ పేర్కొన్నారు. ఈ సమావేశం ఆయన రెండోసారి అధ్యక్ష పదవిని చేపట్టిన తర్వాత పుతిన్‌తో జరగనున్న తొలి భేటీ కావడం విశేషం.

ఈ సమావేశం ద్వారా రష్యా-ఉక్రెయిన్ ఘర్షణలో ఏదైనా కొత్త పరిణామం చోటుచేసుకుంటుందో, లేక కేవలం దౌత్యపరమైన ప్రదర్శనగానే మిగిలిపోతుందో వేచి చూడాలి. ట్రంప్ పరపతి ప్రదర్శనలో భాగంగా ఈ సమావేశాన్ని ఉపయోగించుకుంటున్నారని విమర్శకులు భావిస్తున్నారు. ట్రంప్ వ్యాఖ్యలు, రానున్న సమావేశం అంతర్జాతీయ రాజకీయాలపై ఎలాంటి ప్రభావం చూపుతాయో చూడాలి.

## కడప రెడ్డమ్మను వెంటాడుతున్న కుర్చీ కష్టాలు.. ఈ సారి ఏం జరిగింది అంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** కడప ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రెడ్డప్పగారి మాధవీరెడ్డికి కుర్చీ కష్టాలు వెంటాడుతున్నాయి. గత ఎన్నికల్లో వైసీపీకి కంచుకోట అయిన కడపలో అనూహ్య విజయం సాధించిన మాధవీరెడ్డి కూటమి ప్రభుత్వంలో ఫైర్ బ్రాండ్ ఎమ్మెల్యేగా గుర్తింపు తెచ్చుకున్నారు. తనదైన దూకుడు పనితీరుతో ప్రభుత్వంలోనూ మంచి పేరు తెచ్చుకున్నారు. అయితే కడప మున్సిపల్ కార్పొరేషన్ లో వైసీపీ అధిపత్యం ఉండటంతో పాలకవర్గ సమావేశాల్లో ఆమెకు ఎప్పుడు అవమానాలే ఎదురవుతున్నాయి. ఎమ్మెల్యేగా మాధవిరెడ్డి గెలిచిన తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ సమావేశాల్లో మేయర్ కుర్చీ పక్కనే ఎమ్మెల్యేకు కుర్చీ వేయాలని ఆమె కోరుతున్నారు. అయితే మేయర్ వైసీపీకి చెందిన వారు కావడంతో నిబంధనలు పేరు చెప్పి ఎమ్మెల్యే మాధవిరెడ్డికి కుర్చీ వేయడం లేదు. ఇది రెండు పార్టీల మధ్య ఆధిపత్య పోరు వల్ల రాజకీయ వివాదంగా చూసేవారు. అయితే ఈ సారి కడప ఎమ్మెల్యేకు అధికారుల నుంచే అవమానం ఎదురైందని చెబుతున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కడపలో నిర్వహించిన వేడుకల్లో వేదికపైకి ఎమ్మెల్యే మాధవీరెడ్డిని ఆహ్వానించలేదని, ఆమెకు ప్రత్యేకంగా సీటు వేయలేదని మాధవీరెడ్డి కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, జేసీ అదితి సింగ్ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.కడప స్వాతంత్ర్య వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవీరెడ్డికి అవమానం జరిగిందని ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారానికి తగ్గట్టు స్వాతంత్ర్య వేడుకలకు వచ్చిన ఎమ్మెల్యే వేదికపైకి వెళ్లకుండా చాలా సేపు వేదిక పక్కనే నిల్చొని కార్యక్రమం అనంతరం సీరియస్గా వెళ్లిపోయిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఆమె ఆగ్రహాన్ని గమనించిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్ నచ్చజెప్పినా ఎమ్మెల్యే మాధవీ రెడ్డి శాంతించలేదు. ఎమ్మెల్యే భర్త, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి కూడా ఆ సమయంలో అక్కడే ఉన్నారు. టీడీపీ ముఖ్యనేతలైన ఎమ్మెల్యే మాధవీరెడ్డి ఆమె భర్త అలిగి వెళ్లిపోయినా స్వాతంత్ర్య వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పట్టించుకోలేదని టీడీపీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

కడప పోలీస్ పరేడ్ గ్రౌండులో ఈ రోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు గౌరవ అతిథిగా మంత్రి ఫరూక్ హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే మాధవీరెడ్డిని కూడా ఆహ్వానించారు. ఉదయం స్థానిక కార్యక్రమాలను ముగించుకున్న తర్వాత ఎమ్మెల్యే మాధవీరెడ్డి భర్త శ్రీనివాసరెడ్డితో కలిసి పోలీస్ పరేడ్ గ్రౌండుకు వెళ్లారు. ఆ సమయంలో వేదికపై తనకు కేటాయించిన సీటులో వేరే అధికారి కూర్చోవడానికి గమనించి ఆమె కిందనే ఉండిపోయారు. ఈ విషయాన్ని గమనించిన జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ వెంటనే ఎమ్మెల్యే మాధవిరెడ్డి వద్దకు వెళ్లి సముదాయించారు. కానీ, ఎమ్మెల్యే మాధవీరెడ్డి అలకవీడలేదు. ఈ విషయం తెలుసుకుని కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ సైతం వేదిక దిగి ఎమ్మెల్యేకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా కూడా తనకు కేటాయించిన సీటులో వేరొకరు కూర్చోవడంపై కినుక వహించిన ఎమ్మెల్యే మాధవిరెడ్డి వేదికపైకి వెళ్లేందుకు ఇష్టపడలేదు.ప్రభుత్వ విప్ పదవిలో కేబినెట్ హోదాలో ఉన్న తనకు అధికారులు సరైన గౌరవం ఇవ్వడం లేదన్న భావనతో ఎమ్మెల్యే మాధవీరెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారని అంటున్నారు. అయితే ఈ విషయంలో అధికారుల వాదన మరోలా ఉంది. స్వాతంత్ర్య వేడుకల్లో ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కుర్చీ వేసే ప్రొటోకాల్ లేదని, అందుకే ఎమ్మెల్యే మాధవీరెడ్డికి ప్రత్యేకంగా సీటు కేటాయించలేదని అధికార యంత్రాంగం వివరణ ఇస్తోంది. అయినప్పటికీ జేసీ, కలెక్టర్ తదితర ఉన్నతాధికారులు ఎమ్మెల్యే మాధవిరెడ్డి వద్దకు వెళ్లి వేదికపైకి రమ్మనమని పిలిచినా పట్టించుకోకుండా వెళ్లిపోయారని చెబుతున్నారు.ఈ ఉదంతంతో మాధవీరెడ్డికి కుర్చీ తిప్పలు తప్పడం లేదని ప్రత్యర్థులు విమర్శలు గుప్పిస్తున్నారు. గతంలో కూడా కడప నగర పాలక సంస్థ సమావేశాల్లో కుర్చీ కోసం ఆమె చేసిన పోరాటాన్ని గుర్తు చేస్తున్నారు. అధికారులు నిబంధనలు ప్రకారమే నడుచుకుంటారని, ఒక్కో ప్రభుత్వంలో ఒక్కోలా వ్యవహరించరని అంటున్నారు. అయితే స్థానిక ఎమ్మెల్యేగా మాధవీరెడ్డి ప్రొటోకాల్ ప్రకారమే గౌరవం కోరుకుంటున్నారని ఆమె మద్దతుదారులు, అనుచరులు చెబుతున్నారు. మరోవైపు మాధవీరెడ్డికి అవమానం జరిగిందనే వార్త రాష్ట్రవ్యాప్తంగా విస్తృత చర్చనీయాంశంగా మారింది. ఈ విషయంపై మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం జరగడంతో మాధవీరెడ్డి తరచూ ఈ తరహా అవమానాలేంటన్న చర్చ జరుగుతోంది. ఇక ఈ వివాదంపై ప్రభుత్వ స్పందన ఏంటన్నది ఇంతవరకు తెలియలేదని చెబుతున్నారు.

# 8 ఏళ్లలో ఆరు శౌర్య పతకాలు.. తెలుగు ఐపీఎస్ ఘనత

**హైదరాబాద్ పెన్ పవర్:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యూనిఫాం సర్వీసుల్లో ఉన్న అధికారులకు కేంద్ర ప్రభుత్వం పురస్కారాలను ప్రదానం చేస్తుంటుంది. విధి నిర్వహణలో ధైర్య సాహసాలు, అంకితభావం ప్రదర్శించిన పోలీసు సిబ్బందికి జాతీయ స్థాయిలో ఈ అవార్డులకు ఎంపిక చేస్తారు. ఏటా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నా, ఒకే అధికారికి మళ్లీ మళ్లీ పతకాలు వస్తున్నాయంటే చాలా గొప్ప విషయంగా చెప్పవచ్చు. సైన్యంతోపాటు భద్రతా బలగాల్లో అసమాన్య సౌర్యపరక్రమాలు, ధైర్య సాహసాలు ప్రదర్శించిన సిబ్బందికి ఈ ఏడాది కూడా మెడల్స్ ప్రధానం చేశారు. అయితే ఈ ఏడాది ఓ తెలుగు ఐపీఎస్ అధికారి శౌర్య పతకానికి ఎంపికై అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. తాజాగా రాష్ట్రపతి శౌర్య పతకానికి ఎంపికైన తెలుగు ఐపీఎస్ గత 8 ఏళ్లలో మొత్తం ఆరు సార్లు ఈ పతకానికి ఎంపిక అవడం గమనార్హం.శ్రీనగర్ లో సీనియర్ ఎస్పీగా పనిచేస్తున్న డాక్టర్ జీవీ సందీప్ చక్రవర్తి ఆరోసారి రాష్ట్రపతి శౌర్య పతకానికి ఎంపిక అయ్యారు. ఏపీలోని కర్నూలుకు చెందిన ఆయన కాశ్మీర్ కేడర్ ఐపీఎస్ అధికారిగా పనిచేస్తున్నారు. గత ఎనిమిది ఏళ్లలో ఆరు సార్లు రాష్ట్రపతి శౌర్య పతకాన్ని తీసుకోవడం ద్వారా డాక్టర్ సందీప్ చక్రవర్తి అరుదైన రికార్డు సాధించారు. ఐపీఎస్ అధికారి డాక్టర్ సందీప్ చక్రవర్తి తల్లిదండ్రులు కర్నూలులోనే నివసిస్తున్నారు. ఆయన తండ్రి డాక్టర్ జీవీ రామగోపాలరావు కర్నూలు సర్వజన వైద్యశాలలో డాక్టరుగా పనిచేశారు. ఆర్ఎంవోగా పనిచేసి రిటైర్ అయ్యారు. ఆయన తల్లి పీసీ రంగమ్మ కూడా వైద్య ఆరోగ్యశాఖలో పనిచేసి రిటైర్ అయ్యారు.

డాక్టర్ జీవి రామగోపాలరావు, రంగమ్మ మూడో కుమారుడైన డాక్టర్ సందీప్ చక్రవర్తి 2014లో ఐపీఎస్ కు ఎంపికయ్యారు. కర్నూలులోనే మెడిసిన్ చదివిన డాక్టర్ సందీప్ చక్రవర్తి తొలి ప్రయత్నంలోనే సివిల్ సర్వీసులకు ఎంపికయ్యారు. శిక్షణ అనంతరం కాశ్మీర్ కేడర్ కేటాయించడంతో తొలుత శ్రీనగర్ లో అదనపు ఎస్పీగా తొలి పోస్టింగ్ తీసుకున్నారు. ఆ తర్వాత ఆ రాష్ట్రంలో పలు చోట్ల విధులు నిర్వహించారు. ప్రస్తుతం సీనియర్ ఎస్పీ ర్యాంకులో ఉన్న డాక్టర్ సందీప్ చక్రవర్తి శాంతిభద్రతల పరిరక్షణ, విద్రోహ, అరాచక శక్తుల ఆటకట్టించడంలో చూపిన ధైర్య సాహసాలను ప్రభుత్వం గుర్తించింది. 2017లో తొలిసారి శౌర్య పురస్కారానికి ఎంపిక అయిన డాక్టర్ సందీప్ చక్రవర్తి మొత్తం ఆరు సార్లు ఈ అవార్డును తీసుకున్నారు. అంతేకాకుండా నాలుగు సార్లు జమ్మూ కాశ్మీర్ పోలీస్ మెడల్ ఫర్ గ్యాలెంట్రీ అవార్డును కూడా దక్కించుకున్నారు.స్వాతంత్ర్య వేడుకలు సందర్భంగా కేంద్ర ప్రభుత్వం గురువారం ఈ అవార్డులను ప్రకటించింది. ఆపరేషన్ సింధూర్ సమయంలో అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించిన 16 మంది బీఎస్ఎఫ్ సిబ్బందికి శౌర్య పతకాలు లభించాయి. సరిహద్దుల్లోని వేర్వేరు పోస్టుల్లో విధులు నిర్వహించిన బీఎస్ఎఫ్ సిబ్బందికి అవార్డులను ప్రదానం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అదేవిధంగా దేశవ్యాప్తంగా సుమారు 1090 మంది పోలీసులకు సైతం ఉత్తమ సేవా పతకాలకు ఎంపిక చేసింది. 233 మందికి గ్యాలెంట్రీ పతకాలు, 99 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు ప్రకటించింది. ఇక జమ్మూ కాశ్మీర్ లో పనిచేస్తున్న 152 మందికి శౌర్య పతకాలు ప్రకటించింది. దేశంలో మిగిలిన రాష్ట్రాల్లో పనిచేస్తున్నవారి కంటే అధికంగా జమ్మూ కాశ్మీర్ లో పనిచేసిన వారే అధికంగా అవార్డులు కైవసం చేసుకున్నారు. అదేవిధంగా నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో పనిచేసిన వారు 54 మంది, ఇతర ప్రాంతాలలో పనిచేస్తున్నవారు 27 మంది ఈ అవార్డులకు ఎంపికయ్యారు.

# 2050లో 1కోటి విలువ ఎంత? ఇలా అయితే బ్రతకడం కష్టమేనా?



**హైదరాబాద్ పెన్ పవర్:** డబ్బుంటేనే ప్రేమ.. ఆప్యాయత.. అనురాగాలు.. అన్నీ ఉంటాయి. డబ్బు లేకపోతే అసలు మనిషిని మనిషిలా కూడా చూడరు. ఎక్కడికి వెళ్లినా సరే అవమానిస్తూ ఉంటారు. అందుకే చాలామంది డబ్బు సంపాదించే వేటలో పడ్డారు. అయితే డబ్బు ఉంటే మనం ఎంత అహంకారంతో ప్రవర్తిస్తున్నాం..? ఎవరిని ఎలా చూస్తున్నాం? వంటి వాటిని అస్సలు పట్టించుకోరు. వాళ్ళు కోటీశ్వరులు.. వాళ్ళు ఏం చేసినా నడుస్తుంది అనే విధంగానే చూస్తారు. అయితే కోట్లు కోట్లు కూడబెడుతున్న చాలామందికి ఇప్పుడు ఒక విషయం చెప్పాలి. అదేంటంటే ఉదాహరణకు ఇప్పుడు మనం ఒక కోటి రూపాయలు జమ చేసుకుంటే అది మరో 25 సంవత్సరాల తర్వాత అంటే 2050 నాటికి లక్షలతో సమానం అవుతుందట. అవి ఎన్ని లక్షలో తెలిస్తే మీరు నిజంగా ఆశ్చర్య పోవాల్సిందే.. అయితే మనం చిన్నప్పటినుండి చూస్తూ వస్తున్న కొన్ని వస్తువుల ధరలు గమనిస్తే మాత్రం షాక్ అవుతాం.

ఎందుకంటే ఒకప్పుడు ఐదు, పది రూపాయలకు దొరికే వస్తువులు ఇప్పుడు వందల్లో ఉంటున్నాయి. వంద రూపాయల్లో దొరికే వస్తువులకు వేల రూపాయలు ఖర్చు చేయవలసి వస్తుంది.ఇలా సంవత్సరాలు పెరుగుతున్నా కొద్దీ ఆ వస్తువుల ధరలు క్రమంగా పెరుగుతూ ఉన్నాయి. అలాగే డబ్బులకు కూడా వ్యాల్యూ తగ్గిపోతుంది. ఒకప్పుడు ?1000 డబ్బులు తీసుకువెళ్తే నెలకి సరిపడా సరుకులు వచ్చేవి. కానీ ఇప్పుడు మాత్రం మిడిల్ క్లాస్ వాళ్లకు ఎంత తక్కువ తీసుకున్నా సరే ఖచ్చితంగా 5,6 వేలు పెట్టంది నెలవారి సరుకులు రావడం లేదు. అయితే దీనికి కారణం ద్రవ్యోల్బణం.. కాలం కదులుతున్న కొద్ది వస్తువులు, సేవల ధరలు పెరిగే రేటుని ద్రవ్యోల్బణం అంటారు. దీనివల్ల డబ్బు కొనుగోలు శక్తి క్రమంగా తగ్గుతుంది. అయితే చాలామంది పెట్టుబడి పెట్టేవాళ్ళు ఈ ద్రవయోల్బనాన్ని అర్థం చేసుకోక ఇబ్బందులు పడుతుంటారు.ఇక ఉదాహరణకు చూసుకుంటే.. ఒక వ్యక్తి కోటి రూపాయలను దగ్గర పెట్టుకొని నా రిటైర్మెంట్ తర్వాత ఇవి సరిగ్గా సరిపోతాయని భావిస్తాడు. కానీ రిటైర్మెంట్ ఏజ్ కి వచ్చేసరికి వాళ్లు కూడబెట్టిన డబ్బు విషయంలో ద్రవయోల్బణం షాక్ ఇస్తుంది. ఎందుకంటే ఇప్పుడున్న ధరలు భవిష్యత్తులో ఉండవు. ఇప్పుడు ?10 కి వచ్చేది భవిష్యత్తులో 100 రూపాయల అవుతుంది. అయితే ఇప్పుడు కోటి రూపాయల విలువ సరిగ్గా 25 సంవత్సరాల తర్వాత అంటే 2050లో కేవలం రూ.30 లక్షలతోనే సమానం. అయితే ఈ విషయాన్ని ఫైనాన్షియల్ ఎక్స్ప్రెస్ నివేదించింది.ఇప్పుడు కోటి రూపాయలకు వచ్చే వస్తువు విలువ 2050 నాటికి రూ.3.4 కోట్ల విలువ అవుతుందని ఫైనాన్షియల్ ఎక్స్ప్రెస్ తెలిపింది. అలా ప్రస్తుత విలువ కోటి రూపాయలకు 5% ద్రవ్యోల్బణం యాడ్ చేస్తే 2050 నాటికి దాని విలువ రూ.30 లక్షలు మాత్రమే. అలా ఇప్పుడున్న మన కోటి రూపాయల డబ్బులు 2050లో రూ.30 లక్షలతో సమానం అని తేల్చేసింది.. ఇలా ద్రవ్యోల్బణం కారణంగా డబ్బు విలువ క్రమక్రమంగా తగ్గిపోతుంది. అలా మనం ఈ ఏడాది లక్ష రూపాయలతో నెలవారి ఖర్చులు ముగిస్తే.. 2050 సంవత్సరానికి కల్లా నెలకు రూ.3.38 లక్షల ఖర్చు వస్తుందట..

# 'గ్రాఫ్' తగ్గలేదు.. చంద్రబాబు అంచనా ఇదే..!



**హైదరాబాద్ పెన్ పవర్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 15 నెలలు అయిపోయింది. 2024, జూన్ 10వ తేదీన ఏర్పడిన ప్రభుత్వం.. అనేక సంక్షేమ పథకాలు అదే సమయంలో పెట్టుబడులు ఆకర్షించే క్రమంలో దూసుకుపోయింది అనే చెప్పాలి. ఈ క్రమంలో ఈ 15 నెలల కాలంలో పార్టీ గ్రాఫ్ ఎలా ఉంది.. అనేది టిడిపి అధినేత చంద్రబాబు మరోసారి పరిశీలన చేసుకున్నారు. తాజాగా పార్టీ కార్యాలయానికి వచ్చిన ఆయన ఈ విషయంపై సీనియర్ నాయకులతో చర్చించారు. ఎప్పటికప్పుడు ఒక వైపు ప్రభుత్వాన్ని మరోవైపు పార్టీని కూడా అంచనా వేసుకుంటూ ముందుకు సాగాలని నిర్ణయించారు.ప్రజల్లో ఉన్న బలం.. ఎన్నికల సమయానికి ఏ విధంగా వ్యవహరించాలో.. స్పష్టం చేయవచ్చు అన్నది చంద్రబాబు ఆలోచన. దీనికి తగ్గట్టుగానే ఆయన పార్టీ పరంగా ఈ 15 నెలల కాలంలో గ్రాఫ్ ఏ విధంగా ఉందన్నది సమీక్షించుకున్నారు. ఇతర వర్గాల నుంచి తెప్పించుకున్న సమాచారంతోపాటు తాను స్వయంగా చేయించిన ఐవిఆర్ఎస్ సర్వే ద్వారా పార్టీ పరిస్థితిని అంచనా వేస్తున్నారు. దీని ప్రకారం ప్రస్తుతం 15 మాసాలు గడిచిన తర్వాత కూడా పార్టీ స్పష్టమైన మెజారిటీతోనే ఉందని ఎక్కడా వెనక్కి తగ్గాల్సిన అవసరం లేదని ఆయన భావిస్తున్నారు.నిజానికి ఆరు నెలల కిందట వైసిపి పుంజుకుంటుంది అన్న చర్చ తెరమీదకు వచ్చింది. దీనికి కారణం టిడిపి నాయకులు ఇసుక, మద్యం సహా ఇతర అంశాల్లో జోక్యం చేసుకోవడం. అదేవిధంగా వివాదాలకు దారి తీసేలా వ్యవహరించడం వంటివి చంద్రబాబు దృష్టికి వచ్చాయి. దీంతో ఆయన ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రతి ఒక్కరిని హెచ్చరించారు. అనేక సందర్భాల్లో మంత్రులను కూడా వదిలిపెట్టకుం డా వ్యవహరించారు. దీంతో మళ్లీ టిడిపి గ్రాఫ్ పుంజుకుందని స్పష్ట మైంది.

సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయడంతో పాటు పెట్టుబడులు తీసుకురావడం ఉపాధి కల్పన డీఎస్సీ నిర్వహణ అదేవిధంగా నెలల ఒకటో తారీఖున పింఛన్లు పంపిణీ, పేదలతో సీఎం మమేకమవుతున్న తీరు వంటివి ప్రభుత్వపరంగా మంచి మార్కులు వేయించేలా చేశాయి. ఎమ్మెల్యేలను ఎక్కడికి ఎక్కడ నిలువరించడం, ఆరోపణలు వచ్చిన వారిని వదిలిపెట్టకుండా వెంట పడడం వంటివి పార్టీ పరంగా చంద్రబాబుకు కలిసి వస్తున్నాయి.ఈ రెండు అంశాల్లోనూ అత్యంత జాగ్రత్తగా అడుగులు వేయాలనేది సీనియర్ నాయకులకు చంద్రబాబు చెప్పిన మాట. అంతే కాదు తాను సైతం ప్రతి మూడు నెలలకు పార్టీ పరమైన అంశాలను పరిశీలిస్తానని ఎక్కడ ఏ చిన్న తేడా వచ్చినా బాధ్యులను ఊరుకునేది లేదని కూడా ఆయన స్పష్టం చేశారు. సో దీన్ని బట్టి పార్టీ పరంగా ప్రస్తుతం గ్రాఫ్ బాగానే ఉందన్నది చంద్రబాబు చెప్పిన మాట. వచ్చే నాలుగేళ్లలోనూ ఇదే తరహా పరిస్థితిని కొనసాగించాలని ఆయన భావిస్తున్నారు. తద్వారా మరోసారి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకోవాలని అంచనా వేస్తున్నారు.

# జగన్ గురించి రాహుల్ ఎందుకు మాట్లాడాలి?



**హైదరాబాద్ పెన్ పవర్:** ఔను!. వైసీపీ అధినేత జగన్ గురించి కాంగ్రెస్ అగ్రనేత, పార్లమెంటులో విపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడాలి?. ఇదే ఇప్పుడు రాజకీయంగా జరుగుతున్న చర్చ. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరిగింద ని ఆరోపిస్తూ.. రాహుల్‌గాంధీ ఉద్యమానికి తెరదీశారు. గురువారం రాత్రి దేశంలో క్యాండిల్ ర్యాలీలను కూడా నిర్వహించారు. ఈ క్రమంలో జగన్ చేసిన వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. దేశం మొత్తం గురించి.. రాహుల్ మాట్లాడాడని, కానీ, ఏపీలోనూ ఓట్ల చౌర్యం జరిగిందని.. దీనిని ఎందుకు పట్టించుకోవడం లేదన్నది జగన్ మాట.

ఇదే విషయాన్ని మీడియా ముందు జగన్ వ్యాఖ్యానించారు. అయితే.. రాహుల్ ఎందుకు స్పందించాలని కాంగ్రెస్ ప్రశ్నిస్తోంది. %--%ముందు జగన్ స్పందించాలి. రాహుల్ చేస్తున్న పోరాటానికి ఆయన మద్దతు ఇవ్వాలి. అప్పుడు రాహుల్‌ను ఆయన ప్రశ్నించడం తప్పుకాదు%--% అని తెలంగాణకు చెందిన ఎంపీ ఒకరు వ్యాఖ్యానించారు. ఇదే విషయాన్ని ఏపీ కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్కం ఠాకూర్ కూడా చెప్పుకొ చ్చారు. మోడీ చేస్తున్న ఓట్ల చౌర్యంపై జగన్‌కు మాట్లాడే దమ్ముంటే.. ఆయన నోరు విప్పాలన్నది కాంగ్రెస్ డిమాండ్.

అంతేకాదు.. కర్ణాటక, మహారాష్ట్రలలో జరిగిన ఓట్ల చౌర్యంపై రాహుల్ ప్రశ్నించినప్పుడు జగన్ ఎందుకు స్పందించలేదన్నది కూడా ప్రధాన ప్రశ్న. దీనికి ప్రధానంగా మోడీ అంటే భయపడుతున్నారని.. ఆయన కు కేంద్రంతో ఇప్పటికీ అనుబంధం కొనసాగుతోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఏపీ విషయంలో రాహుల్ స్పందించాల్సిన అవసరం లేదని.. ఇక్కడ తమ పార్టీ పుంజుకునే స్థితిలో ఉందని.. అధికారంలో కి వచ్చే పరిస్థితిలో తాము లేము కాబట్టి.. ఎవరి రాజకీయ ప్రయోజనాలు వారికి ఉంటాయని నేతలు చెబుతున్నారు. కానీ, జగన్ మాత్రం తన బాధను దేశం బాధగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు దుయ్యబడుతున్నారు. జగన్ విషయాన్ని రాహుల్ ప్రస్తావించాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఏపీలో ఈ స్థితికిరావడానికి కారణం జగన్ కాదా? అన్నది వారి ప్రధాన ప్రశ్న. తల్లికి, చెల్లికి కూడా న్యాయం చేయలేదని.. వారి ఆస్తులు కూడా పోగేసుకున్నారని కాంగ్రెస్ మాజీ ఎంపీ ఒకరు విజయవాడలో వ్యాఖ్యానించారు. సో.. ఇదీ సంగతి!.

# పులివెందుల క్రెడిట్ ఎవరికి? సవిత, ఆది, బీ టెక్ రవి.. ఇంకెవరైనా ఉన్నారా?

**హైదరాబాద్ పెన్ పవర్:** పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ఘన విజయం సాధించింది. 30 ఏళ్ల తర్వాత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కుటుంబ ఆధిపత్యానికి చెక్ చెప్పింది. చివరి సారిగా 1995లో పులివెందుల జడ్పీటీసీని గెలుచుకున్న టీడీపీ ఆ తర్వాత కనీసం నామినేషన్ కూడా దాఖలు చేయలేకపోయింది. కనీస పోటీకి కూడా వెనక్కి తగ్గాల్సిన పరిస్థితులను ఎదుర్కొంది. అయితే తాజాగా నిర్వహించిన ఎన్నికల్లో టీడీపీ సరికొత్త చరిత్రను లిఖించింది. విపక్ష వైసీపీ ఎన్ని విమర్శలు చేసినా, అంతిమంగా ఎన్నికల్లో గెలవడమే రాజకీయంగా ప్రధానం కావడంతో టీడీపీ విజయాన్ని అంతా ప్రత్యేకంగా చూస్తున్నారు. అయితే మూడు దశాబ్దాల్లో సాధ్యం కాని విజయం ఇప్పుడు ఎలా దక్కింది? ఈ గెలుపును ఎలా చూడాలి? ఎవరికి క్రెడిట్ ఇవ్వాలనేది పెద్ద చర్చకు దారితీస్తోంది.



### ఒక్కో గ్రామానికి ఒక్కో ఇన్చార్జి

పులివెందులలో విజయం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు కడప జిల్లా టీడీపీ నేతలకు ముందే హెచ్చరికలు చేశారు. ఏం చేసినా సరే గెలిచామన్న పదం ఒక్కటే వినిపించాలని చంద్రబాబు స్పష్టం చేశారని చెబుతున్నారు. పార్టీ నేతల మధ్య ఉన్న చిన్న చిన్న భేదాభిప్రాయాలను పక్కన పెట్టాలని, పార్టీ అభ్యర్థి లతా రెడ్డి విజయం కోసం కలిసి పనిచేయాలని చంద్రబాబు సూచించారు. అంతేకాకుండా కూటమి నేతలను కూడా కలుపుకుని వెళ్లాలని, జిల్లాకు చెందిన నేతలు అంతా తలా ఒక గ్రామాన్ని పర్యవేక్షించాలని సీఎం ఆదేశించారు. దీంతో కడప జిల్లాకు చెందిన టీడీపీ నేతలతోపాటు బీజేపీ, జనసేన నేతలు పులివెందులలో వాలిపోయారు. వారం రోజులుగా శక్తికి మించి పోరాడి ఘన విజయం సాధించారు.

### చంద్రబాబు పాలన ఒక్కటే కారణమా?

పులివెందుల విజయం చంద్రబాబు పాలన వల్లే సాధ్యమైందని పార్టీ నేతలు అంతా ప్రకటించినా, అందుకు దారి తీసిన పరిస్థితులు, ఎన్నికల వ్యూహ రచన ఇక్కడ ప్రధానంగా ప్రస్తావించాల్సివుంటుందని చెబుతున్నారు. సుమారు వారం రోజుల పాటు జరిగిన ప్రచారంలో జిల్లా ఇన్ చార్జి మంత్రి సవిత, పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుట్టా చైతన్య రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, పులివెందుల పార్టీ ఇన్చార్జి బీటెక్ రవి, పులివెందులకు చెందిన ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి, పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారథిరెడ్డి వంటివారు పులివెందులలో తీవ్రంగా శ్రమించారు. ఒక్కొక్కరు ఒక్కో పంచాయతీని పర్యవేక్షిస్తూ పోలింగుకు పకడ్బందీ వ్యూహరచన చేశారు. దీంతో పులివెందులలో టీడీపీ ఘన విజయం సాధించడంతోపాటు వైసీపీకి డిపాజిట్ దక్కకుండా చేశారని అంటున్నారు.

### పులివెందులలో మంత్రి సవిత

జిల్లా ఇన్ చార్జి మంత్రి హోదాలో సవిత వారం పాటు పులివెందులలోనే తిష్టవేసి గెలుపు బాధ్యతను తన భుజస్కందాలపై వేసుకుని పనిచేశారని కార్యకర్తలు చెబుతున్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన సవిత మాజీ సీఎం జగన్ అడ్డాలో ఏ మాత్రం భయపడకుండా తిరగడం విశేషమంటూ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. పులివెందుల వంటి ప్రాంతంలో ఓ మహిళా నేత ఇలా పనిచేయడం ఇంతకు ముందు ఎన్నడూ చూడలేదని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే గెలుపు క్రెడిట్ సవితే ఒక్కరి అకౌంటులో వేయడం సరికాదని కూడా అంటున్నారు. మంత్రి సవితకు సమాంతరంగా ఇతర నేతలు కృషిని గుర్తించాల్సిన అవసరం ఉందని చెబుతున్నారు.

### వ్యూహాత్మకంగా అభ్యర్థి ఎంపిక

పులివెందుల జడ్పీటీసీగా బీటెక్ రవి సతీమణి లతా రెడ్డి పోటీ చేశారు. పులివెందుల ఎమ్మెల్యేగా పలుమార్లు పోటీ చేసిన బీటెక్ రవి మాజీ సీఎం జగన్ రాజకీయ ప్రత్యర్థిగా గుర్తింపు తెచ్చుకున్నారు. జగన్ ను ఢీకొట్టాలంటే రవి కుటుంబానికి తప్ప వేరెవరికి సాధ్యం కాదన్న ప్రచారం ఉంది. అందుకే పులివెందుల బీటెక్ రవి సొంత ప్రాంతం కాకపోయినా, ఆయన భార్యను అభ్యర్థిగా నిలబెట్టారని చెబుతున్నారు. మాజీ సీఎం జగన్ కూడా మీడియాతో మాట్లాడుతూ, పులివెందులలో బీటెక్ రవి ఎవరు? ఆయన సొంత మండలం కాదు కదా? అని వ్యాఖ్యానించారంటే.. బీటెక్ రవి భార్యను అభ్యర్థిగా నియమించి వ్యూహాత్మకంగా అడుగులు వేసిందని అంటున్నారు. అదే సమయంలో తమ పార్టీకి అధికారం ఉంది? జిల్లా నేతలు అంతా తనతోనే ఉన్నారని ధీమాతో ఉండకుండా రవి కూడా చాలా కష్టపడ్డారని చెబుతున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉన్న వారిని ఎన్నికల ముందు పార్టీలోకి తీసుకురావడం కూడా పైచేయి సాధించడానికి కారణమైందని విశ్లేషిస్తున్నారు.

### విభేదాలకు ఫుల్‌స్టాప్

ఇక ఇదే సమయంలో ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డితో బీటెక్ రవి వర్గానికి ఉన్న విభేదాలను కూడా చక్కదిద్దడంలో పార్టీ అధిష్టానం సక్సెస్ అయిందని చెబుతున్నారు. అధికారంలోకి వచ్చిన నుంచి ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి వర్గంతో బీటెక్ వర్గానికి ఏ మాత్రం పొసగడం లేదని గతంలో చోటుచేసుకున్న అనేక పరిణామాలు స్పష్టం చేశాయి. అయితే అప్పట్లో ఇద్దరి నేతల మధ్య విభేదాలను అధిష్టానం పెద్దగా పట్టించుకోలేదు. ఎవరి పని వారు చేసుకోమని సుతిమెత్తిగా చెప్పి వదిలేసింది. కానీ, పులివెందుల ఎన్నికల సందర్భంగా ఈ విభేదాలను పక్కన పెట్టాలని పార్టీ అధ్యక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ముందే వార్నింగు ఇచ్చారు. అంతేకాకుండా పులవెందులలో స్థానికుడైన రాంభూపాల్ రెడ్డికి లతారెడ్డి గెలుపు బాధ్యతను అప్పగించింది పార్టీ హైకమాండ్. యువనేత లోకేశ్ కూడా పార్టీ నేతల మధ్య అంతర్యుద్ధంపై ఒకటికి రెండు సార్లు మాట్లాడటంతో వారంరోజుల ప్రచారపర్వంలో ఎక్కడా గ్రూపులు కనిపించలేదు. ఇలా పార్టీ యంత్రాంగం అంతా ఏకతాటిపై కష్టపడి పనిచేయడం కూడా విజయానికి దారులు వేసిందని అంటున్నారు. అయితే టీడీపీ నేతలే కాకుండా ఈ విజయంలో బీజేపీ నేతల పాత్ర కూడా ప్రత్యేకంగా చర్చకు దారితీస్తోంది.

### బీజేపీ నేతల వ్యక్తిగత ప్రతిష్ట

పులివెందుల జడ్పీటీసీగా టీడీపీ అభ్యర్థి లతారెడ్డి విజయాన్ని బీజేపీ నేతలు ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తమ వ్యక్తిగత ప్రతిష్ఠకు తీసుకున్నారని చెబుతున్నారు. తొలి నుంచి వైఎస్ కుటుంబానికి సీఎం రమేశ్ రాజకీయ ప్రత్యర్థిగా ఉన్నారు. పులివెందులలో విజయానికి ఆయన ఆర్థికంగా సహకరించారని చెబుతున్నారు. అదే సమయంలో టీడీపీ నేతలకు మించిన రీతిలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి పనిచేశారని చెబుతున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సైతం ఈ విషయంలో ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డితో మాట్లాడి ప్రత్యేక బాధ్యతలు అప్పగించారని అంటున్నారు. పులివెందుల పక్క నియోజకవర్గమైన జమ్మలమడుగు అసెంబ్లీ స్థానానికి ఆదినారాయణరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒకప్పుడు వైఎస్ కుటుంబంతో కలిసి నడిచిన ఆదినారాయణరెడ్డికి పులివెందులలో జగన్ బలాబలాలపై స్పష్టమైన అవగాహన ఉంది. దీంతో వ్యూహాత్మకంగా అడుగులు వేసిన ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి టీడీపీ అభ్యర్థిని విజయతీరాలకు చేర్చేలా కృషి చేశారని అంటున్నారు.

వీరే కాకుండా పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి,

కడప పార్లమెంటు ఇన్చార్జి భూపేశ్ రెడ్డి, ఎమ్మెల్యే పుట్టా చైతన్యరెడ్డి వంటివారు సైతం నిరంతరం పులివెందులలో ప్రచార కార్యక్రమాలను పర్యవేక్షించడం, ప్రతిపక్ష వైసీపీకి చోటు ఇవ్వకుండా దూసుకుపోయేలా కార్యకర్తలను ముందుండి నడిపించడంతో టీడీపీ ఘన విజయం సాధించిందని చెబుతున్నారు. టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు సమష్టిగా పనిచేయడం, ఎక్కడా సమన్వయ లోపం లేకుండా టీడీపీ అధిష్టానం పర్యవేక్షించడం వల్ల మాజీ సీఎం జగన్ కోటను బద్ధలు కొట్టగలిగారని చెబుతున్నారు.

# వారిద్దరూ జట్టులో ఉండాల్సిందే.. అది గిల్‌కే మంచిది: రైనా



**హైదరాబాద్ పెన్ పవర్:** రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డేల భవితవ్యంపై ఎటూ తేలడం లేదు. వారిని జట్టులో కొనసాగిస్తారా? లేదా? అనేది బీసీసీఐ స్పష్టత ఇవ్వడం లేదు. స్టార్లను పక్కన పెట్టేందుకే మొగ్గు చూపిస్తుందనే వాదనలూ ఉన్నాయి. వచ్చే వన్డే ప్రపంచకప్‌లో ఆడి అప్పుడు రిటైర్‌మెంట్ తీసుకుంటారని ఫ్యాన్స్ చెబుతున్నారు. ఇప్పటికే టీ20లు, టెస్టులకు వీడ్కోలు పలికిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో వారిద్దరూ వన్డేల్లో కొనసాగినంత కాలం ఆడించాలని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా తెలిపాడు. అప్పుడే భారత జట్టు వన్డే సెటప్‌లో కుదురుకోవడానికి కుర్రాళ్లకు కాస్త సమయం లభిస్తుందని పేర్కొన్నాడు. "రోహిత్, విరాట్ కోహ్లీ అనుభవం జట్టుకు చాలా ముఖ్యం. జూనియర్లతో కలిసి సీనియర్లు తమ అనుభవాలను పంచుకోవాల్సిన అవసరం ఉంది. శుభ్‌మన్ గిల్ అద్భుతంగా తన బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. అతడికి విరాట్, రోహిత్ వంటి ప్లేయర్ల మద్దతు అవసరం. ఛాంపియన్స్ ట్రోఫీని గెలిపించారు. వరల్డ్ కప్‌లను సొంతం చేసుకున్న జట్టులో సభ్యులు. విరాట్ ఇటీవలే ఐపీఎల్ టైటిల్‌నూ దక్కించుకున్నాడు. అందుకే, ఇలాంటి క్రికెటర్లు డ్రెస్సింగ్‌రూమ్‌లో కొత్త కుర్రాళ్లతో కలిసి ఉండాలి" అని రైనా వెల్లడించాడు.

**సిరాజ్ ఉండాల్సిందే..**

"మహ్మద్ సిరాజ్ అన్ని ఫార్మాట్లలో ఆడగలిగే సత్తా ఉన్న క్రికెటర్. అందుకే, మూడు ఫార్మాట్లలోనూ సిరాజ్‌కు చోటు ఇవ్వాలి. టెస్టుల్లోనే కాకుండా.. పరిమిత ఓవర్ల క్రికెట్‌లోనూ ఆడించాలి. ఇటీవల జరిగిన టెస్టు సిరీస్‌లో ఏకంగా 187 ఓవర్లు వేశాడు. ఏమాత్రం ఇబ్బందిపడకుండా అన్ని టెస్టులూ ఆడేశాడు" అని రైనా వ్యాఖ్యానించాడు.

# 2008లోనే వన్డేలకు గుడ్ బై చెప్పే వాడిని.. సచిన్ వల్లే ఆగిపోయా: సెహ్వాగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా డేరింగ్ అండ్ డాషింగ్ ఓపెనర్ సెహ్వాగ్ ఆసక్తికర విషయం వెల్లడించారు. 2008లో అప్పటి భారత వన్డే కెప్టెన్ ధోని తనను జట్టు నుంచి తప్పించడంతో అప్పుడే వన్డే ఫార్మాట్?కు వీడ్కోలు పలుకుదామనుకున్నానన్నాడు సెహ్వాగ్. కానీ సచిన్ వద్దని చెప్పడంతో తన నిర్ణయం మార్చుకున్నానన్నాడు ఈ నజాఫ్‌గఢ్ నవాబ్. ఓ ఇంటర్వ్యూలో పదమ్‌జీత్ సెహ్రావత్‌తో సెహ్వాగ్ మాట్లాడుతూ.. "2008లో ఆస్ట్రేలియాలో జరిగిన ట్రై-సిరీస్?లో విఫలం కావడంతో ధోని నన్ను జట్టు నుంచి తప్పించాడు. ఆ తర్వాత కొంతకాలం వరకు టీమ్?లో చోటు దక్కలేదు. ప్లేయింగ్ ఎలెవన్‌లో స్థానం లేనప్పుడు ఇక వన్డే క్రికెట్ ఆడటంలో అర్థం లేదని నాకు అనిపించింది. ఇక వన్డేలకు గుడ్ బై చెప్పాలనుకున్నా. రిటైర్మెంట్ కావాలనుకుంటున్న విషయాన్ని సచిన్?తో చెప్పా. కానీ సచిన్ వద్దని చెప్పారు. 1999-2000లో తనకు కూడా ఇలాంటి పరిస్థితే ఎదురైందని.. అప్పుడు తాను కూడా క్రికెట్?ను విడిచిపెడదామనుకున్నా కానీ కొన్ని రోజులకు ఆ దశ నుంచి బయటపడ్డానని సచిన్ ఆయన ఎక్స్ పీరియన్స్? గురించి నాకు చెప్పారు. ప్రస్తుతం నువ్వు కూడా అలాంటి సిట్యూయేషన్?లోనే ఉన్నావని.. కానీ తొందర్లోనే ఈ గడ్డు కాలం నుంచి బయటపడతావని సచిన్ ధైర్యం చెప్పారు. ఆవేశంలో ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. 1-2 సిరీస్‌ల ఆడి ఆ తర్వాత రిటైర్మెంట్ గురించి ఆలోచించమని చెప్పారు. సచిన్ మాటతో రిటైర్మెంట్ ఆలోచనను విరమించుకున్నా. ఆ తర్వాత జరిగిన సిరీస్?లో అద్భుతంగా రాణించా. పరుగుల వరద పారించా. ఆ తర్వాత 2011 ప్రపంచ కప్ కూడా ఆడాను. మేం టోర్నీ విజేతగా నిలిచాం" అని తన కెరీర్ లోని గడ్డు కాలం గురించి వెల్లడించాడు. టీమిండియా స్టార్ ప్లేయర్లలో ఒకరైన సెహ్వాగ్.. 2015 అక్టోబర్‌లో అన్ని రకాల క్రికెట్‌ల నుంచి రిటైర్ అయిన విషయం తెలిసిందే.

# వన్డే వరల్డ్ కప్: విమెన్స్ జట్టు ట్రైనింగ్ పూర్తి



**హైదరాబాద్ పెన్ పవర్:** స్వదేశంలో జరిగే వన్డే వరల్డ్ కప్ కోసం ఇండియా విమెన్స్ జట్టు పూర్తి స్థాయిలో సిద్ధమైంది. ఈ మేరకు బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో 10 రోజుల హై ఇంటెన్సిటీ ట్రైనింగ్‌ను పూర్తి చేసింది. మ్యాచ్ సిమ్యులేషన్స్, కండిషనింగ్‌తో పాటు తమ బలాలపై దృష్టి పెట్టింది. ఇప్పటివరకు టీమిండియా ఖాతాలో వరల్డ్ కప్ లేదు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే మెగా టోర్నీలో ఎలాగైనా కప్ కొట్టాలనే బలమైన లక్ష్యంతో బరిలోకి దిగుతోంది. సొంతగడ్డపై ఆడుతుండటం కూడా ఇండియాకు కలిసొచ్చే అంశం.

'ఫిట్‌నెస్ స్థాయిలను పెంచుకోవడం, నైపుణ్యాలను మెరుగుపర్చుకోవడం, రాబోయే సవాళ్లకు జట్టును సిద్ధం చేయడమే ఈ శిబిరం లక్ష్యం' అని బీసీసీఐ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. సెప్టెంబర్ 14 నుంచి ఆసీస్‌తో మూడు వన్డేలు ఆడనున్న ఇండియా.. 30న శ్రీలంకతో వరల్డ్ కప్ తొలి మ్యాచ్ ఆడనుంది. 'ఇండియన్స్ ఎదురుచూస్తున్న ఆ అడ్డంకిని మేం ఛేదించాలనుకుంటున్నాం. వరల్డ్ కప్ ఎప్పుడూ మాకు ప్రత్యేకమైందే. దేశం తరఫున ఏదో ఒకటి ప్రత్యేకంగా చేయాలనుకుంటున్నాం. నేను యువీ భయ్యాను చూసినప్పుడల్లా నాకు ప్రేరణనిస్తుంది' అని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వ్యాఖ్యానించింది.



నికితా దత్తా తన లేటెస్ట్ రెడ్ గౌన్‌తో క్లాసిక్ స్టైల్‌ని ఛేదించింది

# సైలెంట్‌గా ప్రాజెక్ట్‌ను పక్కన పెట్టిన స్టార్ హీరో



భజరంగి భాయిజాన్, టైగర్ ఫ్రాంచైజీలో తొలి రెండు సినిమాలు సల్మాన్ ఖాన్ కెరీర్ కి గొప్ప విజయాలుగా నిలిచాయి. టైగర్ 3 ఆశించినంత విజయం సాధించలేదు. భారీ సినిమాలు ఫ్లాపులవ్వడంతో సల్మాన్ ఖాన్ తీవ్ర నిరాశలో ఉన్నాడు. ఇప్పుడు కంబ్యాక్ కోసం అతడు ఒక దేశభక్తి సినిమాని ప్లాన్ చేసాడు. ఇది ఇండియా-చైనా బార్డర్ నేపథ్యంలోని సినిమా. గల్వాన్ లోయలో భారత సైనికులు, చైనా సైనికుల మధ్య సాగిన భయానకమైన బాహాబాహీ ముష్టి యుద్ధం నేపథ్యంలో ఆద్యంతం రక్తి కట్టించే స్క్రిప్టును సిద్ధం చేసారు.

అయితే ఈ సినిమా చిత్రీకరణ రకరకాల కారణాలతో ఆలస్యమవుతూనే ఉంది. కానీ ఇప్పుడు ఈ సినిమా పూర్తిగా ఆగిపోయిందని తెలుస్తోంది. ప్రముఖ విమర్శకుడు కేఆర్కే తాజా కథనంలో ఊహించని కొన్ని కారణాలను చెప్పుకొచ్చాడు. ఈ సినిమా బడ్జెట్ల కారణంగా లేదా నటీనటుల సమస్యతో ఆగిపోలేదని, ఈ కథ భారత రక్షణ శాఖ ఆమోదం పొందాల్సి ఉండగా, అది లభించలేదని కేఆర్కే చెప్పారు. మొదట ఈ సినిమా తీయడానికి రక్షణ మంత్రిత్వ శాఖ అంగీకరించింది. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. అమెరికాలో ట్రంప్ సుంకాల నేపథ్యంలో భారతదేశం ఇప్పుడు పొరుగు దేశమైన చైనాతో దౌత్య పరమైన సత్సంబంధాలు కొనసాగించాలనుకుంటోంది. వ్యాపార వాణిజ్యాల పరంగా ఇప్పుడు ఇరు దేశాలు స్నేహ సంబంధాలను పెంచుకోవాలనుకుంటున్నాయి. ఇలాంటి సమయంలో గల్వాన్ లోయ వివాదంపై సినిమా తీస్తే అది సంబంధాలను దెబ్బ తీస్తుంది. అందువల్ల రక్షణ శాఖ దీనికి అనుమతులు ఇవ్వలేదని కేఆర్కే తన కథనంలో పేర్కొన్నారు. సల్మాన్ ఖాన్‌కి ఇది మంచి దేశభక్తి సినిమా అవుతుంది. కానీ ప్రస్తుతం పరిస్థితులు అనుకూలంగా లేవు. ఈ సమయంలో ఇలాంటి సినిమాని తెరకెక్కించినా కానీ రిలీజ్ కి ఇబ్బందులు తలెత్తవచ్చు. అందుకే సల్మాన్ సైలెంట్ గా ఈ ప్రాజెక్టును పక్కన పెట్టడం మంచి నిర్ణయం అవుతుందని కేఆర్కే విశ్లేషించాడు.



మిస్ యూనివర్స్ ఇండియాలో రిద్ధి కుమార్ డే 1 లుక్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com